www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం 15 అక్టోబర్ 2025

సంగారెడ్డి సంచిక :48 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు రూ. 11.89 లక్షల కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 12 వరకు ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు 6.33 శాతం వృద్ధితో రూ.11.89 లక్షల కోట్లకు చేరాయి. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖ గణాంకాలు విడుదల చేసింది. కార్పొరేట్ పన్ను వసూళ్లు పెరగడం, రిఫండ్‌లు నెమ్మదించడం ఇందుకు నేపథ్యం. స్థూలంగా చూస్తే ప్రత్యక్ష పన్ను వసూళు (రిఫండ్‌లకు ముందు) రూ. 13.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత సంవత్సరం ఇదే కాలంలో రూ. 13.60 లక్షల కోట్లుగా ఉన్నాయి. జారీ చేయబడిన వాపసులు రూ. 2.03 లక్షల కోట్లకు తగ్గాయి, ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 2.41 లక్షల కోట్లతో పోలిస్తే దాదాపు 16 శాతం క్షీణత.

## బీజేపీ తొలి జాబితా రెడీ




- అంతా ఊహించినట్లుగానే బీజేపీ 101 స్థానాల్లో పోటీకి సిద్ధమవుతోంది
- ఈ నేపథ్యంలోనే భారతీయ జనతా పార్టీ మంగళవారం (అక్టోబర్ 14) ఎన్నికలకు తన మొదటి జాబితాను విడుదల
- జాబితా ప్రకారం, నంద్ కిషోర్ యాదవ్‌కు నిరాశ ఎదురైంది
- ఈ జాబితాలో మొత్తం 71 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కమలం పార్టీ

## అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే

- బీహార్ రాజకీయ పార్టీలకు ఈసీ ఆదేశం
- ఎన్నికల ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచన
- రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు






## కదులుతున్న బస్సులో మంటలు

- 12 మంది ప్రయాణికులు సజీవ దహనం..!
- కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి
- కొద్ది నిమిషాల్లోనే బస్సంతా మంటలు వ్యాపించాయి.
- దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి




## మాది న్యాయబద్ధమైన కోరిక..

- 42% కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకం
- ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టింది
- అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదు
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరం
- పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్


# వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.500 కోట్లు!




- తక్షణమే నిధులు విడుదల చేస్తాం
- ఇకనుంచి ప్రతి నెలా రూ.340 కోట్లు
- వైద్యశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- నేడు హనుమకొండకు ముఖ్యమంత్రి

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మా ణం కోసం తక్షణమే రూ.500 కోట్లు విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఒకట్రెండు రోజుల్లోనే నిధులు విడుదలవుతాయన్నారు. వైద్య కళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహలు మంగళవారం ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. బిల్లుల పెండింగ్ కారణంగా వైద్య కళాశాలల నిర్మాణంలో తీవ్ర జాప్యం నెలకొన్న సంగతి తెలిసిందే. దీనిపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇకపై ప్రతినెలా వైద్య, నర్సింగ్ ఆస్పత్రుల నిర్మాణం కోసం రూ.340 కోట్లు క్రమం తప్పకుండా విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వైద్యవర్గాలు తెలిపాయి. - మిగతా2లో



## సమాఖ్య వ్యవస్థకు ఏమైంది?

- ఈడీపై సుప్రీం మరోసారి సీరియస్
- "రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడం లేదా?
- మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీ సొంతంగా దర్యాప్తు చేస్తారా?
- ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదా?




## కాంగ్రెస్ కూటమికి మజ్లిస్ షాక్

- గత ఎన్నికల్లో ఓట్లు చీల్చి హస్తం కూటమికి గట్టి ఝలక్ ఇచ్చిన మజ్లీస్
- ఎంఐఎం ప్రకటించిన 32 స్థానాలు మొత్తం 16 జిల్లాలకు చెందినవి
- ముఖ్యంగా ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది

## కాంగ్రెస్ పాలనలో కుప్పకూలుతున్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థ



హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే దిశగా పయణిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, ఆర్థిక నిర్వహణలో ఘోర వైఫల్యం వల్ల రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చిందన్నారు. భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం 1.54శాతంగా నమోదైతే, తెలంగాణలో నెగిటివ్ ద్రవ్యోల్బణం నమోదు అవుతుండటం మందగించిన ఆర్థిక పతనానికి సంకేతంగా నిలుస్తున్నదన్నారు. జూన్: -0.93%, జూలై: -0.44%, సెప్టెంబర్: -0.15% లలో వరుసగా నాలుగు నెలల్లో మూడు నెలలు డిఫ్లేషన్ నమోదు కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రుణాత్మక ద్రవ్యోల్బణం మూడు సార్లు నమోదు కావడం ఇదే - మిగతా3లో




## 15 మిలియన్ డాలర్ల పెట్టుబడి

- మోడీతో మాట్లాడిన పిచాయ్
- భారత్ నుంచి ఆసియా దేశాలకు సేవలు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి
- గూగుల్ ఎఐ హబ్ వల్ల పెద్ద ఎత్తున క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి

# ఆ టీచర్ల నియామక పరీక్ష చెల్లదు

- ఎగ్జామ్ మళ్లీ నిర్వహించాల్సిందే'
- పరీక్ష కేవలం ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడం చెల్లుబాటు కాదు
- నోటిఫికేషన్‌లోని అంశాలను విస్మరించడం నిబంధనల ఉల్లంఘనే
- స్పష్టం చేసిన సుప్రీంకోర్టు



హైదరాబాద్

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు క్రాఫ్ట్ టీచర్ల నియామకం కోసం 2023లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం మళ్లీ పోటీ పరీక్ష నిర్వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2023 ఏప్రిల్ 5న జారీ చేసిన నోటిఫికేషన్ నెం.07/2023లో పోటీ పరీక్షను తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహిస్తామని పేర్కొని, ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు తప్పు బట్టింది. అది నిబంధనల ఉల్లంఘన - మిగతా3లో



# మూడో వార్డులో మౌలిక వసతులు కల్పించి ప్రజల్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది






**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలోని మూడో వార్డులో బాలాజీ నగర్ జ్యోతి నగర్ ఎల్లమ్మ గుడి ఏరియా కోటిరత్న ఆస్పటల్ వెనక సైడు ఏకశిలా డిగ్రీ కాలేజ్ జిఎంఆర్ కాలనీ సెంట్ మేరీ స్కూల్ తదితర ప్రాంతాలలో తక్షణం సీసీ రోడ్లను అలాగే సిసి సైడ్ డ్రాయింన్స్ నిర్మించి వార్డులలోని మురుగునీరు వర్షపునీరు నిలువకుండా చర్యలు చేపట్టాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి డిమాండ్ చేశారు. ఈరోజు జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు మూడో వార్డులో మౌలిక వసతులు కల్పించి ప్రజల్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి మాట్లాడుతూ బస్టాండ్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి హైదరాబాదు సూర్యాపేట మెయిన్ రహదారులకు అతి చేరువలో ఉండి అత్యంత అభివృద్ధి చెందిన వార్డుగా బయటినుంచి కనబడినప్పటికిని అంతర్గతంగా తీవ్రమైన సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉంది 20–25 సంవత్సరాల నుంచి ఇల్లు కట్టుకొని ఇక్కడ ప్రజలు జీవిస్తున్న ప్రాంతాలలో సీసీ రోడ్లు మురుగునీటి కాలువలు సీసీ డ్రైన్స్ లేకపోవడం చాలా దారుణం అన్నారు. ఇలాంటి పరిస్థితి వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలలో కూడా లేదన్నారు. ఈప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు మధ్యతరగతి ఉద్యోగులు చిన్న వ్యాపారులు అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కిరాయి కుంటున్న వారు ఎక్కువగా నివసిస్తారు. మమ్మల్ని ఎవరు అడుగుతారులే సమస్యల్ని పట్టించుకోకుండా ఉన్న పరవాలేదు అని మున్సిపాలిటీ అధికారుల పాలకుల నిర్లక్ష్య ధోరణి ఉన్నదని దుయ్యబట్టారు. మున్సిపాలిటీకి ఇంటి పన్నులు బిల్డింగ్ నిర్మాణ అనుమతుల పన్నులు రకరకాల ద్వారా జనగామ పట్టణంలో వస్తున్న ఆదాయంలో పెద్ద మొత్తంలో ఎక్కువ శాతం ఈ మూడో వార్డు నుంచలే సమకూరుతుందని పన్నులు వసూలు చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ మున్సిపాలిటీకి ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో లేదని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చొరవ చేసి సందర్శించి మౌలిక వసతులు కల్పించడం కోసం రోడ్లు డ్రైనేజీ మురికి కాలువలు వీధిలైట్లు ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు లేకుంటే ఇక్కడి ప్రజల్ని సమీకరించి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో జోగు ప్రకాష్ సిపిఎం పట్టణ కార్యదర్శి బాలాజీ నగర్ వాసులు బింగి మధు శ్రీనివాస రెడ్డి భైరగోని శ్రీనివాస్ మాదూరి బాలయ్య బస్వా రమ్య శెంకరి మాధవి చిట్టీపోలు శ్రీనివాస్ సునీల్ తదితరులు పాల్గొన్నారు

# కె హెచ్ పి ఎస్ ప్రథమ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగా (అక్టోబర్ 14 మహా సభ పత్రిక అవిష్కరణ) సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 17 న జరుగు కార్మిక హక్కుల పోరాట సంఘం (కె హెచ్ పి ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు పోస్టర్ ను ఆ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రాష్ట్ర కల్లెం ప్రసాద్ తో పాటు నాయకులు మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కల్లెం ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టలను రద్దుచేసి నాలుగు లేబర్ లు తీసుకురావడం వల్ల దేశ వ్యాప్తంగా 44 కోట్లమంది సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల జీవితాలు ప్రమాదంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు మనుస్మృతి పోలిన మోదీ కొత్త 4 కోడ్ ల వల్ల కార్మికులు బిచ్చగాళ్లుగా మారుతున్నారని అన్నారు. తెలంగాణ లో కార్మికులకు, ఉద్యోగులకు పనీ బద్రతా లెదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి రాష్ట్ర నాయకులు బాకారం లవణ్య(ప్రధాన కార్యదర్శి), ఒగ్గిరాల సుజ్జి(ఉపా ధ్యాక్షురులు), అవిలయ్య (అంబేద్కర్ యూవజన సంఘం) అధ్యక్షుడు, చేర్యాల బాలరాజు (మాజీ సర్పంచ్) ఒబల్ కేశవపూర్ తదితరులు పాల్గొన్నారు




# భీంపల్లి గ్రామానికి బండి సంజయ్ అండా,

**,, బీజేపీ మండల కార్యదర్శి భూపతి ప్రవీణ్**

**భీంపల్లి గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న,, బండి**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఎప్పటికీ రుణపడి ఉంటాం భూపతి ప్రవీణ్**







**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హన్మకొండ జిల్లా, కమలాపూర్ మండల,భీంపల్లి గ్రామానికి, కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ అండగా నిలుస్తున్నాడు. 2019 ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ అండగా దాదాపు 160 ఓట్లను వేయడం జరిగింది. అప్పటివరకు భీంపల్లి గ్రామంలో బండి సంజయ్ కుమార్ ఎన్నికల పర్యటన లో పాల్గొనలేదు, భీంపల్లి యువత బండి సంజయ్ కుమార్ కలిసింది కూడా లేదు. కానీ ఆయన మీద ఉన్న అభిమానంతోటి అప్పటివరకు ఓటు బ్యాంకు లేని భీంపల్లి గ్రామంలో ఒక్కసారిగా 160 ఓట్లు రావడం జరిగింది. ఆ తదుపరి భీంపల్లి గ్రామం భారతీయ జనతా పార్టీ కి కంచుకోటగా మారింది. 2021 ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్,340 ఓట్ల పై చిలుకు మెజారిటీ ఇస్తే, 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో 60 ఓట్ల పైచిలుకు మెజారిటీ ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఈటల రాజేందర్ ఓటమి చెందినప్పటికీ భీంపల్లి గ్రామంలో మాత్రం భారతీయ జనతా పార్టీ కి మెజార్టీ రావటం జరిగింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ కి 140 పైచిలుకు ఓట్ల మెజారిటీని ఇవ్వడం జరిగింది, ఆ తరువాత జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భీంపల్లి గ్రామ యువత వన్ సైడ్ గా భారతీయ జనతా పార్టీకి పెద్ద ఎత్తున మద్దతు తెలపడం జరిగింది. ఇక్కడ విశేషమేంటంటే 2021 నుండి ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రత్యర్థులకు ఒక్క ఓటును కూడా మెజారిటీ ఇవ్వకుండా ప్రతి బూత్ లో స్పష్టమైన మెజారిటీని సాధించుకుంటూ వచ్చింది. కార్యకర్తలు అందరూ ఒకే తాటిపై ఉండి ఒకే జట్టుగా మారి ప్రత్యర్థులకు చుక్కలు చూపెడుతూ భారతీయ జనతా పార్టీకి మెజారిటీ రావడానికి వారు పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా అవకాశం అందుకున్న తరువాత భీంపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు గ్రామ అభివృద్ధి నిధుల కోసం ఎప్పుడు వెళ్లినా కూడా వారికి నిధులు మంజూరు చేస్తూ భీంపల్లి గ్రామానికి మరియు కార్యకర్తలకు బండి సంజయ్ కుమార్ అండగా నిలవడం జరిగింది. బండి సంజయ్ కుమార్ ఎంపీ కోటా నుండి 15 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. అలాగే ఈజీఎస్ నిధుల ద్వారా భీంపల్లి గ్రామానికి మంజూరు చేయడం జరిగింది. భీంపల్లి గ్రామానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఆ గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటున్న బండి సంజయ్ కుమార్ అక్కడి ప్రజలు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ప్రాణం పోసిన ఆశావర్కర్లకు నెల్లుట్ల యువత అభినందనలు





**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఇటీవల లింగాల గణపురం గ్రామానికి చెందిన మహిళకు పురిటి నొప్పులు అధికంగా రావడంతో నెల్లుట్ల గ్రామంలో ఆశ వర్కర్లు డెలివరీ చేసి తల్లి బిడ్డల్ని సురక్షితంగా కాపాడడం జరిగింది అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆశ వర్కర్లు తమ సమస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఆటోలోనే డెలివరీ చేయడం జరిగింది. సమయానికి స్పందించి తల్లి బిడ్డకు ప్రాణం పోసిన తుడిగొండ సరస్వతి, నల్ల సుగుణ, నర్సింగ పద్మ, జెగ్గం ఉమా, చిటూరి అరుణ,కొండ్ర పుష్ప, నర్సింగ రజిత,మనోహర ఆశా వర్కర్లను నెల్లుట్ల యువకులు ఘనంగా సన్మానించారు అనంతరం నెల్లుట్ల యువకులు నల్ల రాహుల్ మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామ ఆశవర్కర్లు ప్రాణం నిలపడమే కాదు మిగతా ఉద్యోగులకు ఒక స్ఫూర్తి నింపారని నెల్లుట్ల గ్రామానికి మంచి పేరు తెచ్చారని అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా ఉద్యోగులు జీతం కోసం కాకుండా ఉద్యోగంలో జీవితం పెట్టి పని చేయాలని తెలిపారు ఈ సన్మాన కార్యక్రమంలో నల్ల విల్సన్,చిటూరి అమృత్, నల్ల కమలాకర్ దామరపుల్ల లక్ష్మన్, నల్ల దిలీప్, కర్ణ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంజయ్ నగర్ లో నిరుపయోగంగా ఉన్న అంగన్వాడి సెంటర్ ను ప్రభుత్వ బిల్డింగును గ్రంధాలయంగా ఏర్పాటు చేయగలరు లేదా ఆట స్థలాన్ని ఏర్పాటు చేయగలరు




**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ లోని నిరుపయోగంగా ఉన్న బిల్డింగ్ మూడు వార్డులకు కలిసి ఇక్కడున్న యువతకు గ్రంథాలయం ఏర్పాటు చేయగలరని లేదా ఆట స్థలాన్ని ఏర్పాటు చేయగలరూ అని జనగామ పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంటనే విజిట్ చేసి బిల్డింగ్ రిపేరు చేయగలరు లేదా పునర్నిర్మాణం చేయగలరు అని బిల్డింగ్ చుట్టుపక్కల మొత్తం చెట్లతో చెత్తతో నిండి పాములు తేళ్లు జెర్రీలు వచ్చి ఇక్కడున్న ప్రజలకు ఇబ్బందులు గురవుతున్నారు దయచేసి వెంటనే మున్సిపల్ కమిషనర్ బిల్డింగ్ విసిట్ చేసి మూడు వార్డుల్లో కలిసి ఉన్న యువతకు గ్రంథాలయం ఏర్పాటు చేయగలరు ఇక్కడున్న ప్రజలు యువత డిమాండ్ చేస్తున్నారు కార్యక్రమంలో స్థానిక ప్రజలు యువత పండుగ నరేష్, గట్టుపల్లి బాలస్వామి, మోతే వెంకటయ్య, కెమిడి రమేష్, ఉల్లెంగుల రాము, మేడ స్వరూప దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## ఐద్వా మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రి అహల్య ఎండి షబానా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా స్థానిక ఐద్వా కార్యాలయంలో మంగళవారం పందిళ్ళ కళ్యాణి అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరై అధ్యక్ష కార్యదర్శులు ఈర్రి అహల్య ఎండి షబానా పాల్గొని మాట్లాడారు అయిద్వ 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి 28 వ తేదీలలో రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో జరుగును ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొంది అన్నారు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై హింస వేధింపులు హత్యలు హత్యాచారాలు విపరీతంగా పెరిగాయి అన్నార సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల పోరాట ఫలితంగా చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లునుమహిళల ఓట్ల కోసం కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ వెంటనే అమల్లోకి లేకుండా నియోజకవర్గాల పునర్విభజన పేరుతో అమలు చేయలేదన్నారు దీన్ని బట్టి బిజెపి మహిళా సమానత్వం పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు బిజెపి ప్రభుత్వం మహిళల స్వేచ్ఛ సమానత్వం హక్కులు కాలరాస్తు సనాతన ధర్మాన్ని జపిస్తూ మనువాదాన్ని తీసుకురావాలి అరాటపడుతుందన్నారు మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వం ఉపాధి కోసం అధిక ధరలు తగ్గించాలని మహిళలు ఐక్యమై ఉద్యమించాలన్నారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీలత జన పట్టణ అధ్యక్షులు బండ రమాదేవి జిల్లా కమిటీ సభ్యులు కొండ వరలక్ష్మి శ్రీపతి మమత సంపత్ విజయ రేణుక బిట్ల లక్ష్మి మచ్చ యాదలక్ష్మి మిద్దపాక మంజుల ఎర్ర అనిత ఎర్ర రజిత జయ ఎండి గౌసియా ఎండి నాజియా బాలమణి మనీ సుజాత పాల్గొన్నారు

## బీజేపీ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు పోలీస్ లకు పిర్యాదు




**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపి నాయకులపై బిఆర్ఎస్ నాయకులు జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో మంగళ వారం పిర్యాదు చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావులు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌశిక్ రెడ్డిపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మరో మారు తమ నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో చిలుముల రామస్వామి, ఎండి జానీ, మొలుగూరి వసంత్, మంద రాజేష్, జే కే ,పొనగంటి శ్రీధర్ సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా విక్రయదారులు తప్పకుండా సంబంధిత పోలీసు అధికారి అనుమతి తీసుకోవాలి

**వనపర్తి :** విక్రయదారులపై పోలీసుల ప్రత్యేక నిఘా నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన, తయారుచేసిన, విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తప్పవు.వనపర్తి అక్టోబర్-13ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావు గిరిధర్, అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయాల కోసం డివిజినల్ స్థాయి పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వచేసిన, తయారుచేసిన, దుకాణాలను నెలకొల్పిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా విక్రయాలు జరిపినా, ప్రేలుడు పదార్థాల చట్టం -1884 మరియు రూల్స్-1933 సవరణ 2008 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగ సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండాటపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేదా పెట్రోల్ బంకులు సమీపంలో వివాదాస్పద స్థలాలలో ప్రజలు నివసించే



ప్రాంతాలలో ఏర్పాటు చేయకుండ సంబంధిత అధికారులు తహసీల్దార్, ఫైర్ విభాగం మరియు పోలీసుశాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు బాణసంచ విక్రయాలను తగు జాగ్రత్తలు తీసుకొంటూ జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.బాణసంచా దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్ఎక్స్ట్రిమిషన్లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలి. టపాసుల దుకాణానికి నిర్ధేశిత రుసుము చెల్లించి. విధ్యుత్, ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల ఔౌఅ అనుమతి తప్పనిసరి. ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి. 200 లీటర్ల వాటర్ బ్యారల్. నాలుగు ఇసుక బకెట్లు, నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి.దుకాణంలో ల్యాంప్లు, పెట్రోమ్యాక్స్లు పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు. ఒ. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి. దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి.గోదాం ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో

## కీర్తిశేషి సుక్కయ్య కుటుంబానికి 10వ బ్యాచ్ విద్యార్థుల ఆర్థిక సహాయం



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషి రామంచ సుక్కయ్య గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషాద ఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. సుక్కయ్య కుటుంబానికి సాంత్వనగా, ఇల్లందకుంట హైస్కూల్ 10వ బ్యాచ్ (19901991) విద్యార్థులు ఐక్యంగా ముందుకొచ్చి రూ.15,000/- ఆర్థిక సహాయం అందజేశారు. తమ పాత మిత్రుడి కుటుంబం పట్ల మానవతా దృక్పథంతో స్పందించిన ఈ చర్య అందరికీ ఆదర్శంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎదులాపురం అశోక్, గారంపల్లి ఆనందరావు, మహారాజ్ రమేష్, తిప్పారపు తుక్కారావు, కొమురయ్య, జితేందర్, రాజేందర్, మల్లయ్య, దామోదర్, రాము, గుండ కేదారి, నరేందర్ తదితరులు పాల్గొని సుక్కయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మన పాఠశాల స్నేహబంధం కేవలం విద్యతో ఆగిపోలేదు. ఇలాంటి సమయంలో పరస్పరం తోడుగా ఉండడమే నిజమైన మానవత్వం అని పేర్కొన్నారు

## 14వ వార్డ్‌లో వీధి దీపాల మరమ్మతులు పూర్తయ్యాయి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** 14వ వార్డ్‌లో వీధి దీపాల మరమ్మతులు పూర్తయ్యాయి మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది తక్షణ స్పందనతో చేసిన కృషి ఫలితంగా, ఈ రోజు మా ప్రాంతంలోని వీధి దీపాల మరమ్మతులు పూర్తయ్యాయి ఈ అభివృద్ధి, జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ శ్రీమతి దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ సమర్పించిన వినతి పత్రానికి ప్రతిస్పందనగా సాధ్యమైంది. ఇంతకాలం వీధి దీపాలు పనిచేయకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలు సంచరించడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శ్రీమతి దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ కృషితో ఇప్పుడు ప్రజలు భద్రంగా, సౌకర్యంగా ప్రయాణించగలుగుతున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన మున్సిపల్ కమిషనర్ గారికి మరియు సిబ్బందికి జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ధన్యవాదాలు తెలుపుతుంది. ఈ సేవా కార్యక్రమం సాధ్యమైనందుకు అందరికీ కృతజ్ఞతలు జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్

## మహిళ హత్యకేసులో నిందితుడు అరెస్టు

**మెదక్ :** కొల్చారంలో మహిళ హత్యాచారం కేసును పోలీసులు ఛేదించారు. మహిళను హత్య చేసింది పాత నెరస్తుడు ఫకీర్ నాయక్ గా తేల్చి పట్టుకున్నారు. ఈ నెల 10న ఓ కేసులో కోర్టుకు హాజరుకావడానికి వచ్చి మహిళపై అత్యాచారం చేసి హత్య చేసినట్లు నిర్ధారించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ నిందితుడు కూలికి వెళ్లే మహిళలనే టార్గెట్ గా చేసుకుని అత్యాచారాలు చేస్తున్నాడు. పని పేరుతో నమ్మించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి బెదిరించి అత్యాచారం చేసి ఒంటిపై ఉన్న నగలను ఎత్తుకెళ్తున్నాడని అన్నారు. నిందితుడిపై ఇప్పటివరకు 7 కేసులు వున్నాయి. ఇప్పటి వరకు రెండు హత్యలు ఇలానే చేసాడని అన్నారు. నిందితుడి స్వస్థలం నిజామాబాద్ జిల్లా కాగా గత కొన్నేళ్లుగా సంగారెడ్డిలో వుంటున్నాడని అన్నారు. నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు వివరించారు.

## ఇద్దరు కవల పిల్లలను చంపి, ఓ తల్లి ఆత్మహత్య

**బాలానగర్ :** హైదరాబాద్‌లోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఇద్దరు కవల పిల్లలను చంపి, ఓ తల్లి ఆత్మహత్య చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన సాయిలక్ష్మి (27)కి అనిల్ కుమార్‌తో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. పెళ్లి తర్వాత పద్మారావు నగర్ ఫేజ్ 1లో నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు రెండేళ్ల వయసు ఉన్న కవల పిల్లలు చేతన్ కార్తికేయ, లాస్యత వల్లి ఉన్నారు. అయితే వీరు తరచూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చేతన్‌కు మాటలు రాకపోవడంతో కొంతకాలంగా స్పీచ్‌థెరపీ ఇప్పిస్తున్నారు. పిల్లల విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలోనే తాజాగా మరోసారి గొడవ జరగడంతో మనస్తాపం చెందిన సాయిలక్ష్మి బలవన్మరణానికి పాల్పడింది. తాను ఆత్మహత్య చేసుకోవడానికి ముందు ఇద్దరు పిల్లలను గొంతు నులిమి చంపేసింది. అనంతరం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. కాగా, సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. భార్యాభర్తల మధ్య గొడవల నేపథ్యంలో అనిల్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## జిల్లా తాండూరు పర్యటించిన ఎంపి కొండా

**చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీ పై ఎంపీ కొండా ఫైర్**

**బాధితులకు వారంలో పరిహారం ఇవ్వాలి**

**కర్మాగారం ప్రతినిధులకు స్ట్రాంగ్ వార్నింగ్**

**వికారాబాద్ :** సంగెంకలాన్ లో పర్యటించిన ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పైసలు సంపాదించేందుకు పేదల జీవితాలు నాశనం చేస్తారా.. సిగ్గుందా..? మీ.. ఫ్యాక్టరీ మూయిస్తా.. అంటూ చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఊగిపోయారు. గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో వరద పోటెత్తింది. వరద నీరు వల్ల పంటలు నాశనం అయ్యాయి. ఇండ్లలోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గ్రామ సమీపంలోని చెట్టినాడు బ్రిడ్జివల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు రైల్వే ట్రాక్ పై ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాలను చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి చేరడంతో మంగళవారం ఆయన సంగెంకలాన్ గ్రామాన్ని సందర్శించారు. పార్టీ నాయకులతో కలిసి, గ్రామస్తులతో కలిసి రైల్వే ట్రాక్ వద్దకు చేరుకున్నారు. వరధ కష్టాలు, పాడైన పంటల వివరాలను తెలుసుకున్నారు. చెట్టినాడ్ కర్మాగారం ప్రతినిధులతో కలిసి జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ యజమానులు బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యం చేయడం వల్లనే వరద కష్టాలు ఎదురయ్యాయని అన్నారు. 18 పిల్లర్లకు 3 నిర్మించడంపై అగ్రహం వ్యక్తం చేశారు. నష్టపోయిన గ్రామస్తులకు, రైతులకు పరిహారం ఫ్యాక్టరీ నుంచి ఇప్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో నో ఎక్స్ క్యూజీవ్ అంటూ ఫైర్ అయ్యారు. మీ ఫ్యాక్టరీ వల్ల నష్టం జరిగితే పరిహారం ఇవ్వరా అంటూ మండిపడ్డారు. సిమెంట్ అమ్ముకుని పైసల్ సంపాదిస్తారా.. పరిహారం అడిగితే పట్టించుకోరా అంటూ ఊగిపోయారు. ఫ్యాక్టరీ నుంచి నష్టపోయిన బాధితులకు పరిహారం ఇచ్చితీరాలన్నారు. వెంటనే ఫ్యాక్టరీ ఉన్నతాధికారులతో కూడా మాట్లాడారు. వారం రోజుల్లో బాధితులకు పరిహారం ఇవ్వకుండా ఫ్యాక్టరీని మూయించి

## ఆరోగ్య మహిళ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాలన్నారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజేయాలనీ అన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా అందజేస్తారనే విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హేమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు. హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో, ఎక్సరే, మమ్మోగ్రఫి పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు



**కరీంనగర్ :** మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అయిదు ట్రాక్టర్లు ని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి రాజ్ కుమార్ తండ్రి శ్రీనివాస్ కొత్తూరి కొమురయ్య తండ్రి రంగయ్య కొత్తూరి సంపత్ తండ్రి పోచయ్య కొత్తూరి అరవింద్ తండ్రి తిరుపతి ఏలవేణి వేణు తండ్రి కి.శే. రాజయ్య అనువారు తమ ట్రాక్టర్ ట్రైలర్ల నందు అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తుండగా తీగలగుట్టపల్లి లోని రైల్వే గేట్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఏలవేణి వేణు తండ్రి కి.శే. రాజయ్య తప్పించుకొనగా కేసు నమోదు చేసి ఎం.ఆర్.ఓ ముందు బైండ్ ఓవర్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్ట్ కు పంపనైనది. ఈ సందర్భముగా ఏ నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ పి. యస్ మాట్లాడుతూ ఇకపై ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసు పెట్టడమే కాకుండా వారిని తహసీల్దార్ ముందు మరోసారి చట్ట వ్యతిరేక చర్య చేపట్టకుండా బైండ్ ఓవర్ చేయడం తో పాటు ఇదివరకు ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే అట్టి వాహనమును సీజ్ చేయుటకు గాను గౌరవ కోర్ట్ వారికీ లెటర్ కూడా పంపడం జరుగుతుందని తెలుపడం జరిగింది.

# వ్యవసాయంలో మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలి

**సిద్దిపేట :** తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ ముందుగా వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి సంతోష్ కుమార్, ఏడిఏ పద్మ, అసోసియేషన్ డీన్ ఏ జి కాలేజీ సిరిసిల్ల సునీత దేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు. తోర్నాల వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు మరియు బీజేఅర్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల గడ్డ సిరిసిల్ల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఈ సదస్సు నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఆహారం అందరికీ అవసరం. వ్యవసాయ యూనివర్సిటీ వారి యొక్క రీసర్చ్ ను ప్రజలకు ఉపయోగించడానికి కృషి చేస్తున్న విద్యార్థులు నా యొక్క అభినందనలు. విశాలమైన దృక్పథం తో అనేక ప్రయోజనం కోసం రైతులు పంటలు పండిస్తున్నారు. మన దేశం లో 150 కోట్ల జనాభా ఉన్నాకూడా ఆహారాన్ని అందువ్వగలుగుతున్నాం. కరోనా సమయం లో కూడా ఆహారం గురించి ఎక్కడ ఇబ్బంది కలగ కుండా సగర్వంగా నిలబడగలిగింది అంటే ఆది ఒక్క రైతు వలనే. నేను 20 సంవత్సరాలు వచ్చే వరకు వ్యవసాయం, చేశాను అన్ని పంటలు పండించే ప్రక్రియ గూర్చి పూర్తి అవగాహన ఉంది. గతంలో సంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయ ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త వంగడాలను, కొత్త పద్ధతులను వరి, పత్తి ఇతరత్ర పంటలను ఆయా పద్ధతులను అలవర్చుకుని రసాయనాలు వాడకుండా విద్యార్థులు తెలియజేసే రకరకాలైన పద్ధతులు రైతులు అలవర్చుకోవాలి.

యూరియా బాగా వాడడం వలన అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అనారోగ్యానికి కారణం రసాయన ఎరువులు వాడడం మూలంగానే నేల, నీరు, గాలి, కలుషితం అవుతుంది. ఈ కలుషితం అయిన నేల నుండి ఆహారాన్ని, నీటిని తాగుతున్నాం, గాలి నీ పిలుస్తున్నాం. గతం లో లేని రోగాలు ఆరోగ్య సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. దయచేసి మేలి రకమైన పద్ధతుల ద్వారా ఆర్గానిక్ లో వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుని అందరం ఆరోగ్యంగా ఆహారాన్ని మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలని, ఇది ఒక్క రోజు తో అయ్యేది కాదు మెల్లమెల్లగా మంచి ఆహారాన్ని అందించి అందరికీ జీవనాల్ని అందివ్వడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని తెలిపారు

# మంథనిలో విద్యను వ్యాపారంగా చూస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలు

**అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**మొద్దు నిద్రలో విద్యాశాఖ అధికారులు**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్**




**మంథని :** మంథని మండలంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా చూస్తున్నాయని కనీస విద్య ప్రమాణాలు పాటించకుండా ఫీజుల దోపిడీ చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చుస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్ మండిపడ్డారు. మంగళ వారం మంథని పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు మాసాలు కావస్తున్న ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి గాని ఏ యొక్క ప్రైవేట్ పాఠశాలను సందర్శించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. మంథనిలో ప్రైవేట్ పాఠశాలలకు ఫీజుల నియంత్రణ అనేది లేకుండా పోయిందని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల నుంచి మొదలు కొని టై,బెల్ట్,ఐడి కార్డులు, డ్రెస్సుల, పేరిట పలు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. మంథని బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్ కు ఇండివిద్యుయల్ వార్డెన్ నియమించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు,జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినప్పటికీ కూడా హాస్టల్స్ ను ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. హాస్టల్లను మూసివేసే దిశగా సంబంధిత అధికారులు చూస్తున్నట్టు కనబడుతుందని వారు మండిపడ్డారు. వెంటనే ఎస్సీ బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్కు ఇండివిద్యుయల్ వార్డెన్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మంథనిలో ఒక స్కూల్లో పూర్తిగా యూనిఫామ్ వేసుకు రాలేదని నెపంతో పిఈటి ఆ విద్యార్థి ని 100 బస్కీలు తీయించడం జరిగిందని ఆ సమాచారం కూడా పలు పత్రికల్లో వచ్చినప్పటికీ కనీసం ఆ స్కూలుకు వెళ్లి ఏం జరిగింది అని తెలుసుకునే పరిస్థితిలో కూడా మంథని విద్యాశాఖ అధికారులు లేరు అని అన్నారు.మంథనిలోని విద్యాశాఖ అధికారులు దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మంథనిలోని విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి తేజ, ప్రవీణ్, గణేష్, రోహిత్ పాల్గొన్నారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్,గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలు

**కరీంనగర్ :** స్థానిక మంకమ్మ తోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిచ ర్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ , భాలాజీ, కవిత లు స్కౌట్ గైడ్స్ లకు స్కార్ఫ్ బ్యాడ్జను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ కవిత, సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# భారత ఆర్థిక పునాది గ్రామీణ మహిళల కృషి


ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రపంచ ఆహార భద్రత, పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఆర్థికాభివృద్ధి వంటి రంగాలలో గ్రామీణ మహిళలు పోషిస్తున్న కీలకమైన పాత్రను గుర్తించి వారికి గౌరవం తెలపడం. గ్రామీణ మహిళలు ప్రపంచ సమాజం నిర్మాణానికి కనిపించని స్థంభాలు. వారి కష్టపడి చేసిన శ్రమ, సహన శక్తి, అంకితభావం వల్లే అనేక కుటుంబాలు, సమాజాలు, దేశాల ఆర్థిక వ్యవస్థలు బలపడుతున్నాయి. ఈ దినోత్సవ ఆలోచన 1995లో బీజింగ్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి నాల్గవ మహిళా సమ్మేళనంలో పుట్టింది. అక్కడ గ్రామీణ మహిళల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని, వారిపై సామాజిక-ఆర్థిక వివక్ష కొనసాగుతోందని గమనించిన పౌర సమాజ సంస్థలు "గ్రామీణ మహిళల కోసం ప్రత్యేక దినోత్సవం" ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. ఆ ఆలోచనను ఐక్యరాజ్య సమితి సమర్థించి, 2007 డిసెంబర్ 18న తీర్మానం 62/136 ద్వారా అక్టోబర్ 15ను అధికారికంగా "అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం"గా ప్రకటించింది. 2008 నుండి ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు 22 శాతం గ్రామీణ మహిళలే. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న శ్రామిక శక్తిలో సుమారు 40 శాతం మహిళలే ఉన్నారు. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ అంచనాల ప్రకారం ప్రపంచ ఆహార ఉత్పత్తిలో మహిళల వాటా సుమారు 43 శాతం. వారు విత్తనం వేసే దశ నుంచి పంటను మార్కెట్‌కు చేరవేసే వరకు ప్రతి దశలోనూ కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. భారతదేశ పరిస్థితిని పరిశీలిస్తే, గ్రామీణ మహిళల జీవన గాథ అనేది శ్రమ, సహనము, అంకిత భావము యొక్క ప్రతిరూపం. దేశ జనాభాలో సగానికి పైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నవారు, వారిలో సుమారు 80 శాతం మహిళలు వ్యవసాయం, పశుపోషణ, గృహ పరిశ్రమలు, కూలి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. భారత వ్యవసాయ రంగంలో మహిళల ప్రత్యక్ష శ్రామిక భాగస్వామ్యం 65 నుంచి 70 శాతం వరకు ఉంటుందని అంచనా. అయినప్పటికీ భూమి యాజమాన్యం విషయంలో మహిళల హక్కులు చాలా తక్కువ. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాల్లో భూమి యాజమాన్యం ఉన్న మహిళల శాతం కేవలం 13 శాతం మాత్రమే. అంటే, భూమిపై శ్రమించే మహిళకు యాజమాన్య హక్కు లేకపోవడం, ఆమె సామాజిక-ఆర్థిక స్థితిని బలహీన పరుస్తోంది. 1990ల చివర్లో ప్రారంభమైన స్వయం సహాయక బృందాల ఉద్యమం గ్రామీణ మహిళల జీవితంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభమైన ఐఔజ=ూా (ఐవజవశ్రీశీజూఎవత్ శీట ఔశీఎవఅ ఖఅఎ జప్త్రఅశ్రీనతీవఅ అఅ =బత్ఖుశ్రీ ూాతీమ్ఖుం) పథకం ఆధారంగా ఏర్పడిన ఈ బృందాలు దేశ వ్యాప్తంగా మహిళల సాధికారతకు దారి తీశాయి. ప్రస్తుతం నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా 80 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. వీటిలో 1.2 కోట్లకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందాల ద్వారా 14 కోట్లకు పైగా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రతి బృందం సగటున రూ. 1.5 లక్షల వరకు లావాదేవీలు నిర్వహిస్తోంది. ఈ బృందాల ద్వారా మహిళల్లో పొదుపు, ఆర్థిక అవగాహన, చిన్న వ్యాపార నిర్వహణా నైపుణ్యాలు, సమూహ శక్తి పెంపొందాయి. ఈ స్వయం సహాయక బృందాలు గ్రామీణ మహిళల జీవితానికి కొత్త దిశను చూపిన సామాజిక ఆర్థిక విప్లవం అని చెప్పవచ్చు.అయినప్పటికీ గ్రామీణ మహిళల ఎదుగుదల ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. భూమి యాజమాన్యం లోపం, తక్కువ వేతనాలు, విద్యా-ఆరోగ్య సదుపాయాల కొరత, సాంకేతిక పరిజ్ఞానానికి దూరంగా ఉండడం, సామాజిక బంధనాలు, కుటుంబ ఆర్థిక నియంత్రణ వ్యవస్థల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వంటి అంశాలు వారి పురోగతికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. కుటుంబంలోనూ సమాజంలోనూ నిర్ణయాధికార వ్యవస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం అత్యవసరమైంది. వాతావరణ మార్పులు కూడా గ్రామీణ మహిళల జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. వర్షాభావం, భూసార క్షీణత, నీటి కొరత, వనరుల తగ్గుదల వంటి పరిస్థితుల్లో కూడా వారు కుటుంబ స్థిరత్వాన్ని కాపాడుతూ వ్యవసాయం, పశుపోషణ, నీటి సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు సహజ వనరుల సంరక్షకులు, పర్యావరణ రక్షకులు, జీవన ధార యొక్క కాపాడు వారిగా నిలుస్తున్నారు. ప్రతి సంవత్సరం యునైటెడ్ నేషన్స్, ఫీూూ, ×ఫీూణ, ఖచీ ఔశీఎవఅ వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ దినోత్సవాన్ని ఒక నిర్దిష్ట అంశంతో నిర్వహిస్తాయి. 2025 సంవత్సరానికి ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన థీమ్..."సుస్థిర భవిష్యత్తు కోసం గ్రామీణ మహిళల శక్తి". ఈ అంశం ద్వారా మహిళల పర్యావరణ అవగాహన, సుస్థిర వ్యవసాయ విధానాలు, నీటి వనరుల సంరక్షణ, వాతావరణ మార్పులకు ప్రతిఘటన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఫీూూ నివేదిక ప్రకారం మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పిస్తే ప్రపంచ ఆహార లోపం 17 శాతం వరకు తగ్గవచ్చని అంచనా. ఇది మహిళల సాధికారత ఎంతమాత్రం ఆర్థికమే కాకుండా ప్రపంచ ఆహార భద్రతకు కూడా దోహద పడుతుందో స్పష్టంగా తెలియ జేస్తుంది. గ్రామీణ మహిళల శక్తివంతీకరణ అంటే కేవలం లింగ సమానత్వం కోసం చేసే పోరాటం కాదుబీ అది ప్రపంచ పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకెళ్లే సార్వత్రిక ఉద్యమం. గ్రామీణ మహిళ ఒక నిశ్శబ్ద విప్లవ కారిణి. ఆమె చేతుల్లోనే కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి, దేశ సమృద్ధి నిక్షిప్తమై ఉంది. ఆమె శ్రమతో పంట పండుతుంది, ఆమె సహనంతో కుటుంబం నిలుస్తుంది, ఆమె జ్ఞానంతో సమాజం ముందుకు సాగుతుంది. "అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం" మనకు గుర్తు చేస్తుంది ు ఆమెను గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం, ఆమెను శక్తివంతం చేయడం అంటే ప్రపంచాన్ని సుస్థిరంగా మార్చడం.

# దృష్టి లేని సమాజాన్ని మార్చుకుందాం




ప్రపంచ మానవ సమాజం యొక్క నైతికత, మానవత, అ సాంస్కృతిక విలువలు ఏ స్థాయిలో ఉన్నాయో అంచనా వేసేఅది సమాజం దివ్యాంగుల పట్ల చూపించే దృక్పథం ద్వారానేఅ. చూపు లేని వారికి దిశ చూపించే, చీకటిలో వెలుగులు నింపే మనసు కలిగి ఉండడం మానవ సమాజం యొక్క పరిపక్వతకు గుర్తు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అంధుల ఆసరా దినం"గా జరుపుకోవడం కూడా ఈ సార్థకమైన అవగాహనకు ప్రతీక. ఈ దినం కేవలం దృష్టి లేనివారిని స్మరించుకునే కార్యక్రమం మాత్రమే కాదు, సమాజం తన ఆలోచనా దిశను పరిశీలించుకునే ఆత్మ పరిశీలన దినం కూడా. దృష్టి లోప వ్యక్తుల పట్ల అవగాహన, గౌరవం, సమాన హక్కులు కల్పించే కట్టుబాటు మనందరిలో పెరగడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ దినం పుట్టుకకు ప్రేరణగా నిలిచినది ఫ్రాన్స్‌కు చెందిన అంధ విద్యావేత్త లూయీ బ్రెయిల్. 1809లో జన్మించిన అతను బాల్యంలో జరిగిన ప్రమాదం వల్ల చూపును కోల్పోయినా, తన జీవితాన్ని చీకటిలో గడపలేదుబీ ఇతరులకు వెలుగు పంచే మార్గం సృష్టించాడు. 1824లో ఆయన రూపొందించిన "బ్రెయిల్ లిపి" ప్రపంచ వ్యాప్తంగా అంధుల విద్యకు కొత్త యుగాన్ని తెచ్చింది. ఈ లిపి ద్వారా అంధులు చదవడం, రాయడం, ఆలోచించడం, సృజన చేయడం సాధ్యమైంది. మానవ జాతికి ఆయన చేసిన ఈ విశిష్ట కృషిని స్మరించేందుకు అక్టోబర్ 15ను అంతర్జాతీయ అంధుల దినంగా గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదికల ప్రకారం, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 4.3 కోట్ల మంది పూర్తిగా దృష్టి కోల్పోయినవారు, మరో 29 కోట్ల మంది కొంతమేర దృష్టి లోపంతో బాధ పడుతున్న వారు ఉన్నారు. వీరిలో 80 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నివసిస్తున్నారు. భారతదేశంలో దృష్టి లోపితుల సంఖ్య సుమారు 1.2 కోట్లకు పైగాగా నమోదైంది. వీరిలో సగానికి పైగా మంది పేదరికం, పోషకాహార లోపం, కంటి సంరక్షణలో నిర్లక్ష్యం, సమయానికి చికిత్స లభించకపోవడం వల్లే చూపును కోల్పోయారు. అంధత్వం అనేది కేవలం శారీరక లోపం కాదుబీ అది సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనానికి ప్రతిబింబం. కాబట్టి సమాజం దీనిని కరుణతో కాదు, బాధ్యతతో చూడాలి. దృష్టి లేని వ్యక్తికి తెల్ల బాస్టన్ అనేది కేవలం దారితప్పకుండా నడిపే పరికరం మాత్రమే కాదుబీ అది ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్యానికి, సమాజంలో తన స్థానాన్ని నిరూపించుకునే గుర్తుకి చిహ్నం. అందుకే ఈ దినాన్ని "వైట్ కేన్ సేఫ్టీ డే"గా కూడా పిలుస్తారు. ఆ తెల్ల కర్రలో అంధుల ఆత్మవిశ్వాసం దాగి ఉందిబీ దానిని గౌరవించడం అంటే వారి వ్యక్తిత్వాన్ని గౌరవించడం. భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత అంధుల విద్య, ఉపాధి, పునరావాసం కోసం ఎన్నో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 1947లో స్థాపితమైన "నేషనల్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్" అంధ విద్యార్థుల విద్యా హక్కుల కోసం కీలక పాత్ర పోషించింది. అనంతరం "బ్రెయిల్ ప్రెస్", "బ్లైండ్ స్కూల్స్", "వృత్తి శిక్షణా కేంద్రాలు", "బ్రెయిల్ గ్రంథాలయాలు" స్థాపించ బడ్డాయి. 1995లో ప్రభుత్వం ఆమోదించిన ూవతీంశీఅం ష్త్రఱ ఱఅయిఎఅశ్రీఱఅవం ూాష్' అంధులు సహా దివ్యాంగులకు సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, సామాజిక రక్షణ హక్కులను కల్పించింది. 2016లో అది విస్తరించి '=అస్త్రష్ట్రం శీట ూవతీంశీఅం ష్త్రఱ ఱఅయిఎఅశ్రీఱఅవం ూాష్' గా మారి మరింత సమగ్ర హక్కులు నిర్ధారించింది. భారత రాజ్యాంగంలోని 41వ మరియు 46వ ఆర్టికల్స్ ప్రకారం దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్రం బాధ్యత వహించాలి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ూఎఎవంంఅశ్రీవ ×అఎఖ జుఎజూఖఅస్త్రఅ' ద్వారా రవాణా, రహదారులు, భవనాలు, కార్యాలయాలు, విద్యాసంస్థలు అంధులకు సౌకర్యవంతంగా ఉండేలా మార్పులు జరుగుతున్నాయి. 'ూబస్త్రుఎఖ దీష్త్రుతీఫ్ ూఎష్ట్రఅఖఅ' ద్వారా సాంకేతిక సాయ పరికరాలు, డిజిటల్ పాఠ్య పుస్తకాలు, వాయిస్ సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులోకి వచ్చాయి. దృష్టి లేనివారు ప్రతిభ లేనివారు కాదు. వారు చీకటిని ఛేదించే జ్ఞానమయులుగా నిలిచారు. అమెరికాకు చెందిన హెలెన్ కెల్లర్ అంధత్వం, చెవిటితనం, మూగతను అధిగమించి మానవహక్కుల యోధురాలిగా నిలిచింది. స్టీవీ వండర్, రే చార్ల్స్ వంటి సంగీత మేధావులు ప్రపంచాన్ని తమ స్వరంతో కదిలించారు. భారతదేశంలో సురదాస్, గోరఖ్‌పూర్ రామ్‌లాల్ శర్మ, గజల్ గాయకుడు రవి కిరణ్ లాంటి వారు అంధుల ప్రతిభకు నిలువెత్తు ఉదాహరణలు. వారి జీవితం మనకు స్ఫూర్తి, సంకల్ప బలం, ఆత్మవిశ్వాసం నేర్పుతుంది. దృష్టి లోపితుల సమస్యలు కేవలం శారీరక పరిమితి కాదుబీ అవి సామాజిక నిర్మాణంలోని లోపాల ప్రతిఫలాలు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాల కొరత, గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల లేమి, మరియు సమాజం చూపించే దూరదృష్టి లేకపోవడమే వారి అసలైన అంధత్వానికి కారణం. ఈ నేపథ్యంలో దృష్టి లేని వారికి చూపునివ్వడం కంటే చూపు ఉన్నవారికి దృష్టి ఇవ్వడం అత్యవసరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రతి ఐదుగురిలో ఒకరు జీవితంలో ఏదో దశలో దృష్టి లోపాన్ని ఎదుర్కొంటారని పేర్కొంది. అందువల్ల కంటి సంరక్షణ, ఆరోగ్య అవగాహన, పోషకాహారంపై శ్రద్ధ, మరియు సమయానికి వైద్య పరీక్షల ద్వారా అంధత్వాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. Vision 2020 - The Right to Sight అనే అంతర్జాతీయ ఉద్యమం ఈ లక్ష్యంతోనే ప్రారంభమైంది. భారత ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై National Programme for Control of Blindnessµ ద్వారా కంటి వ్యాధుల నిరోధక చర్యలను చేపడుతోంది. అంధుల పట్ల సమాజం తన బాధ్యతను గుర్తించాలి. వారిని కరుణతో చూడక, గౌరవంతో ఆహ్వానించాలి. పాఠశాలలు, కార్యాలయాలు, రవాణా వాహనాలు, వెబ్‌సైట్లు అంధులకు సులభ సాధ్యంగా ఉండే విధంగా రూపకల్పన కావాలి. సమాజం వారిని భారంగా కాక, శక్తిగా చూడగలిగితేనే నిజమైన సమానత్వం సాకారమవుతుంది. అక్టోబర్ 15 కేవలం ఒక తేదీ కాదుబీ అది మన అంతరంగంలోని చీకటిని తొలగించే పిలుపు. చూపు లేనివారి జీవితాల్లో వెలుగు తెచ్చేది కళ్ళు కాదు – మన మనసు. మన దృష్టి లోపితుల పట్ల ఉన్న దృష్టికోణం మారితేనే వారికీ, మనకీ వెలుగు ప్రసరిస్తుంది. ఈ దినం మనకు చెబుతుంది – అంధులు దయార్థులు కాదు, దారితీసే దీపాలు. వారిని అర్థం చేసుకోవడం అంటే మానవత్వాన్ని అర్థం చేసుకోవడం.

# మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా



'లీడ్ ఇండియా' అంటూ యువతను దేశాభివృద్ధి మహాయజ్ఞంలో పాలు పంచుకోవాలని పిలుపును ఇచ్చిన మన ప్రియతమ ఏ. పి. జె. అబ్దుల్ కలాం భరతమాత ముద్దు బిడ్డగా జాతి గౌరవాన్ని అంతర్జాతీయ వేదికల మీద చాటి చెప్పి అనన్య సామాన్యడు, మేరునగ ధీరుడు, అనితరసాధ్య ఘనుడు. భారత 11వ రాష్ట్రపతిగా (2002-07) విశిష్ట సేవలందించి 'పీపుల్స్ ప్రెసిడెంట్'గా ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసిన అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931న ప్రముఖ దక్షిణ భారత తీర్థ స్థలం రామేశ్వరం పట్టణంలో పేద తమిళ ముస్లిమ్ కుటుంబంలో ఆశియమ్మ - జైనులబ్దీన్ దంపతులకు జన్మించారు. రామేశ్వరంలో పాఠశాల విద్య, తిరుచురాపల్లి సెయింట్ జోసెఫ్ కాలేజీలో భౌతిక శాస్త్రం (1954), మద్రాస్ యంఐటిలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ (1960) పట్టాలు పొందారు. అతి సాధారణ విద్యార్థి దశ నుంచి అసాధారణ మేధావిగా కలాం ఎదిగిన క్రమం విలక్షణం, ఆశ్చర్యకరం. నాలుగు దశాబ్దాల ఉద్యోగపర్వంలో ఏరోస్పేస్ సైంటిస్ట్‌గా, సైన్స్ అడ్మినిస్ట్రేటర్‌గా విలక్షణ సేవలందించే క్రమంలో డిఆర్‌డిఓ (డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలంప్‌మెంట్ ఆర్గనైజేషన్), ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్) సంస్థల్లో పరిపాలనాదక్షుడిగా, మిలటరీ మెసైల్ రూపశిల్పిగా తన సత్తా చాటి 'మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా కీర్తించబడ్డారు. ప్రధాని ముఖ్య వైజ్ఞానిక శాస్త్ర సలహాదారుగా, డిఆర్‌డిఓ సెక్రటరీగా 1992 నుంచి 1999 వరకు పని చేశారు. స్వావలంభన దిశగా భారతదేశాన్ని న్యూక్లియర్ ఎనర్జీ కలిగిన దేశంగా నిలపటానికి 1998లో పోక్రాన్-? పరీక్షలను పర్యవేక్షించి ప్రజల చేత జేజేలు అందుకున్నారు. భారత వాయు సేనలో ఫైటర్ పైలెట్‌గా పని చేయాలనుకున్న కలాం ఏరోస్పేస్ శాస్త్రజ్ఞుడిగా ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగారు. ఇంజనీర్, సైంటిస్ట్, రచయిత, ఆచార్యులు, యువత ఆరాధ్య దైవం, ఆదర్శ రాజకీయవేత్త, యువతకు మార్గదర్శిగా బహుముఖీన ప్రతిభ కలిగిన అబ్దుల్ కలాం బోధనలు అనితరసాధ్యాలు. నేను చేయగలననే దృఢ సంకల్పమే విజయాలను అందిస్తుందని, ఎవరి తలరాతను వారే లిఖించుకోవాలని, నిజాయితీగల హృదయంతోనే అసలైన ఆకర్షణీయ వ్యక్తిత్వం వ్యక్తం అవుతుందని బోధనలు చేశారు. 'ఉన్నత కలలు కనండి, సాకారానికి కఠోర సాధన చేయండి' అంటూ నినదించిన కలాం జీవితం తెరిచిన పుస్తకం, యువతకు మార్గదర్శకం. పడవలు నడిపే వృత్తిలో పేరుగాంచిన కలాం కుటుంబం, వ్యాపారంలో నష్టం రావడంతో కష్టాల కడలిలో పట్టుదలతో చదువులను కొనసాగిస్తూ, పేపర్ బాయ్‌గా పని చేస్తూ, ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌ను పూర్తి చేయగలగడం నేటి యువతకు ప్రేరణాత్మకం. ఉద్యోగిగా తన సీనియర్స్ డా: విక్రమ్ సారాభాయ్, ఆచార్య సతీష్ ధవన్, డా: బ్రహ్మ ప్రకాశ్ లాంటి దిగ్గజాల వద్ద నాయకత్వ పటిమను, అంతరిక్ష శాస్త్రసాంకేతిక మెలకువలను నేర్చుకున్నారు. 1969లో ఇస్రోకు బదిలీ అయిన కలాం నేతృత్వంలో భారత తొలి స్వదేశీ పరిజ్ఞానంతో 'సాటలైట్ లాంచింగ్ వెహికిల్ (యస్‌యల్‌వి-3')ను రూపొందించుటలో విజయం సాధించారు. 1970-90ల మధ్య పియస్‌యల్‌వి (పోలార్ సాటలైట్ లాంచింగ్ వెహికిల్)తో పాటుగా యస్‌యల్‌వి-3లను అభివృద్ధి చేయుటలో ప్రధాన భూమికను నిర్వహించారు. 'బాలిస్టిక్ మెసైల్' టెక్నాలజీతో 'ప్రాజెక్ట్ డెవిల్', 'ప్రాజెక్ట్ వాలియంట్'లను రూపొందించడంలో మార్గదర్శనం చేశారు. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మెసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఐజియండిపి) ద్వారా కలాం చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ? 3.88 బిలియన్ పెట్టుబడితో పరిశోధనలు కొనసాగించారు. 'అగ్ని', 'పృథ్వీ'మెసైల్‌లను విజయవంతంగా నిర్మించగలిగారు. 1998లో చవకైన 'కలాం-రాజు కరోనరీ స్టంట్'ను, 2012లో 'కలాం-రాజు టాబ్లెట్' హెల్త్‌కేర్ కంప్యూటర్‌ను రూపొందించారు. టెక్నాలజీ సహాయంతో ఆర్థిక, వ్యవసాయ, ఆరోగ్య, విద్యారంగాలను పరిపుష్టం చేయవచ్చని గట్టిగా నమ్మిన కలాం ముందు చూపు అద్వితీయం. 'జననం సాధారణమే కావచ్చు, మరణం మాత్రం చరిత్ర సృష్టించేదిగా ఉండాలని' ఉద్బోధించారు. 25 జూలై 2002న రాష్ట్రపతి పదవిని చేపట్టి భారత తొలి పౌరుడిగా 'ప్రజా రాష్ట్రపతి'గా పేరు తెచ్చుకున్నారు. భారత అత్యుత్తమ 'భారత రత్న'ఆవార్డు పొందిన ఏకైక తొలి సైంటిస్ట్, బాచిలర్ కలాం అనంతరం రాష్ట్రపతిగా విశిష్ట సేవలు అందించారు. రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన అనంతరం అబ్దుల్ కలాం 'లీడ్ ఇండియా - 2020' ఉద్యమాన్ని ప్రారంభించి ఐదేళ్ళలో 5 లక్షల యువతకు మార్గదర్శకం చేయాలనే లక్ష్యాన్ని ఛేదించుటకు కృషి చేశారు. నేటికీ కలాం స్థాపించిన 'లీడ్ ఇండియా ఫౌండేషన్' అనబడే 2వ స్వాతంత్ర్య ఉద్యమాన్ని తన అభిమానులు 'లీడ్ ఇండియా నేషనల్ క్లబ్స్' వేదికగా యువతను సన్మార్గంలో నిలిపే "లీడ్ ఇండియా మిషన్ - 2047" వేదికగా పలు అసమాన్య సేవలను నిరంతరం కొనసాగించడం హర్షదాయకం. అనేక అగ్ర విద్యాసంస్థలు ఐఐయం, ఐఐయస్‌సి, ఐఐఐటి, బిహెచ్‌యు, అన్నా విశ్వవిద్యాలయాలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా అమూల్య సేవలు, అనుభవసారాలు అందజేశారు. తన జీవితకాలంలో 40కి పైగా విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకోగలిగారు. అత్యుత్తమ పౌర పురస్కారం భారత రత్నతో పాటు పద్మవిభూషణ్, పద్మ భూషన్, ఇందిరా గాంధీ జాతీయ సమైక్యత ఆవార్డు, వీర సావర్కర్, శస్త్ర రామానుజన్, వాన్ బ్రాన్ లాంటి పలు ఆవార్డులతో సన్మానాలు అందుకున్నారు. తన అనుభవాలను, ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించాలనే సదుద్ధేశ్యంతో 'వింగ్స్ ఆఫ్ ఫైర్', 'ఇండియా-2020', 'ఇగ్నైటెడ్ మైండ్స్', 'ఇండామిటబుల్ స్పిరుట్స్' లాంటి పలు పుస్తకాలు రచించారు. 26 జూలై 2015న ఐఐయం, షిల్లాంగ్‌లో విద్యార్థి యువతతో ముచ్చటిస్తూనే 83వ ఏట తుది శ్వాస విడిచిన ఏ. పి. జె. అబ్దుల్ కలాం జీవితం ఆసాంతం అనుసరణీయం, సదా స్మరణీయం. బలమైన విజయకాంక్షతోనే అపజయాలను అధిగమించాలని, విద్య రెక్కలతోనే ఎదిగాలంటూ నినదించిన కలాం దార్శనికత పరమ పవిత్రం, ప్రగతికి ఇంధనం. 'సక్సెస్ అంటే మన సంతకం ఆటోగ్రాఫ్‌గా మారడమే' అన్న కలాం 'కల అంటే నిద్రలో వచ్చేది కాదని, నిద్ర పోనివ్వకుండా విజయం వరించే దాకా మనల్ని కార్యోన్ముఖులను చేసేది' అని నమ్మిన అపూర్వ మూర్తిమత్వ నిధి మన అజేయ అబ్దుల్ కలాం సామాన్య ప్రజల మదిలో తిష్టవేసిన ప్రేరణామూర్తి, నిత్య చైతన్య స్ఫూర్తి.

# బరువు తగ్గాలనుకునే వారు ఏ పండ్లు తినాలి



బరువు తగ్గాలి అనుకునే వారు మొట్ట మొదట చేసే పనేంటంటే ఫిజికల్ యాక్టివిటీ ఉండేలా చూసుకోవడం. అంటే వాకింగ్ లేదా జాగింగ్, సైక్లింగ్ లాంటివి చేస్తుంటారు. ఇవి చేయడం వల్ల చాలా త్వరగా బరువు తగ్గేందుకు వీలుంటుంది. ఇదంతా బాగానే ఉంది కానీ..బరువు తగ్గాలంటే ఇదొక్కటే మార్గమా. కానే కాదు అంటున్నారు డైటీషియన్స్. వ్యాయామాలు ఎంత చేసినప్పటికీ కచ్చితంగా డైట్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. సాధారణంగా కూరగాయల విషయానికొస్తే ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్ తీసుకోవాలని చెబుతారు. దీని వల్ల జీర్ణ వ్యవస్థ యాక్టివ్ అవడంతో పాటు త్వరగా బరువు తగ్గగలుగుతారు. మరి పండ్ల సంగతేంటి. వీటి విషయంలో కాస్త ఆలోచించి తినాల్సి ఉంటుంది. బరువు తగ్గడానికి ఏయే పండ్లు తోడ్పడతాయి. రోజూ ఓ యాపిల్ తింటే డాక్టర్ అవసరమే ఉండదు అంటారు. ఎందుకంటే యాపిల్స్ లో అన్ని పోషకాలుంటాయి. ఇవి తక్షణమే శక్తిని అందించడంతో పాటు ఆరోగ్యాన్నీ ఇస్తాయి. అన్నింటి కన్నా ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఏంటంటే..యాపిల్స్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో పాటు వాటర్ కంటెంట్ ఉంటుంది. సాధారణంగా ఫైబర్ ఎక్కువగా ఉన్నప్పుడు జీర్ణ శక్తి మెరుగవుతుంది. ఏం తిన్నా సరే త్వరగా జీర్ణం అవుతుంది. యాపిల్స్ చాలా త్వరగా అరిగిపోతాయి. ఫైబర్ ఉండడం వల్ల కడుపు నిండినట్టుగా అవుతుంది. ఫలితంగా అనారోగ్యకరమైన ఆకలి అనేది తగ్గిపోతుంది. అతిగా స్నాక్స్ లేదా ఇతరత్రా జంక్ ఫుడ్ తినకుండా అడ్డుకుంటుంది. యాపిల్స్ ని నేరుగా తినవచ్చు. లేదా ఈ ముక్కలను ఓట్ మీల్ లేదా యోగర్ట్ తో పాటు కలిపి తిన్నా మంచిదే. ఎలా తీసుకున్నా సరే.. అందులో ఉన్న ఫైబర్, వాటర్ కంటెంట్ మాత్రం శరీరానికి ఎంతో మంచి చేస్తాయి. యాపిల్స్ తో పాటు ఇంకా ఏం తింటే బరువు తగ్గుతారో చూద్దాం. బెర్రీస్ లో ఎన్నో రకాలుంటాయి. ఇవి రుచికరంగా ఉంటాయి. పైగా వీటి స్పెషాల్టీ ఏంటంటే..కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది. అదేంటంటే..వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉండడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ అన్నీ చాలా త్వరగా బయటకు వెళ్లిపోతాయి. సింపుల్ గా చెప్పాలంటే ఈ పండ్లు తినడం వల్ల బాడీ డిటాక్స్ అవుతుంది. రుచిలో తీపిగా ఉండడం వల్ల చాలా సులువుగా తినవచ్చు. బ్లూ బెర్రీస్, బ్లాక్ బెర్రీస్, రాస్ప్ బెర్రీస్ మార్కెట్లో విరివిగా అందుబాటులో ఉంటున్నాయి. అయితే వీటిని రాత్రి పూట తినడం కన్నా ఉదయం తింటే చాలా మంచిది. బ్రేక్ ఫాస్ట్ లో స్మూతీస్ లో కలుపుకుని తినడం వల్ల సరైన విధంగా పోషకాలు అందుతాయి. వీటితో పాటు ద్రాక్ష పండ్లు కూడా తప్పనిసరిగా తినాలి. గ్రేప్స్ లో కొవ్వు కరిగించే గుణం ఎక్కువగా ఉంటుంది. ఇందులో షుగర్ తక్కువగా ఉంటుంది. కేలరీలు కూడా తక్కువే. బ్రేక్ ఫాస్ట్ కి ముందు ద్రాక్ష పండ్లు తీసుకుంటే ఆకలి తగ్గుతుంది. ఫలితంగా బరువు తగ్గడానికి వీలవుతుంది.? పండ్లలో బొప్పాయికి ఉన్న స్పెషాల్టీయే వేరు. కొన్ని ముక్కలు తిన్నా సరే చాలా త్వరగా కడుపు నిండినట్టుగా అవుతుంది.

## పిల్లలకి ఉప్పు, పంచదార ఏ వయసు నుండి ఇవ్వాలి?




పిల్లలు విషయంలో ఏ తల్లి కూడా రిస్క్ తీసుకోకూడదు. వారికి ఎప్పుడు ఏం తినిపించాలి, ఎప్పుడు ఏం చేయాలనే విషయంపై ఒకటికి పదిసార్లు ఆలోచించి ఆరాతీసి నిజాలు తెలుసుకుని అప్పుడే ఫాలో అవుతారు. ఇక పిల్లల ఫుడ్ విషయంలో మాత్రం ఎలాంటి నిర్లక్ష్యం చేయరు. చక్కగా వారి పాలు, ఘన ఆహారం ఇచ్చే విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటారు. ముందుగా వారికి పాలు మాత్రమే పడతారు. అయితే, కొన్ని నెలల తర్వాత ఉగ్గుపెడుతుంటారు. అయితే, ఉప్పు, పంచదారని పెట్టడానికి కూడా సరైన టైమ్ వయసు అంటూ ఉంటుంది. ఆ వయసు ప్రకారమే పిల్లలకి ఉప్పు, పంచదారని పెట్టాలని సూచిస్తున్నారు పిల్లల డాక్టర్ రవి మాలిక్. డాక్టర్ రవి మాలిక్ ప్రకారం, పిల్లలకి ఏ వయసులో ఏం పెట్టాలో అవి మాత్రమే తినిపించాలని, అలా కాకుండా, ముందుగానే ఉప్పు, పంచదారలు పెడితే వారి లైఫ్‌లో ఎన్నో సమస్యలు వస్తాయని, ఇది వారి ఆరోగ్యంపై ఎఫెక్ట్ చూపిస్తుందని చెబుతున్నారు. కాబట్టి, సరైన టైమ్, పిల్లలకి ఉప్పు, పంచదారలు తినాల్సిన సరైన వయసు తెలిశాకే వారికి పెట్టాలి. డాక్టర్ మాలిక్ ప్రకారం, అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అంచనా ప్రకారం, సంవత్సరం కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకి ఉప్పు ఇవ్వకూడదని సలహా ఇస్తున్నాయి. పుట్టిన పిల్లలకి మూత్రపిండాలు మెల్లిగా డెవలప్ చెందుతాయి. ఓ సంవత్సరం వయసు వచ్చే లోపు పర్తిగా పరిపక్వం చెందవు. కాబట్టి, అవి అదనపు సోడియంని ఫిల్టర్ చేయలేవు. కాబట్టి, అంతకు ముందే ఉప్పు తినిపిస్తే కిడ్నీలపై ఎఫెక్ట్ పెరిగి అది ఫ్యూచర్‌లో హైబీపి వంటి సమస్యలొస్తాయి. ఇక షుగర్ విషయానికొస్తే, రెండు సంవత్సరాల వయసున్న పిల్లలకి స్వీట్స్ ఇవ్వడం మంచిది కాదని పిల్లల డాక్టర్ చెబుతున్నారు. చిన్న వయసుల్లోనే పిల్లలకి తీపిని తినిపిస్తే ఫ్యూచర్‌లో ప్రాబ్లమ్స్ వస్తాయి. పిల్లలకి అవే క్రేవింగ్స్ ఉంటాయి. దీంతో బరువు పెరుగుతారు. షుగర్, దంతక్షయం వంటి సమస్యలొస్తాయి. కాబట్టి, వారికి మొదటి రెండు సంవత్సరాలలోపు పంచదార ఇవ్వకపోవడమే మంచిది. సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకి జ్యూస్‌లు ఇవ్వకూడదని డాక్టర్ చెబుతున్నారు. ఎందుకంటే, వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర, లో ఫైబర్ ఉంటుంది. జ్యూస్ పిల్లల ఆకలిని కూడా తగ్గిస్తుంది. వారికి అవసరమైన పోషకాలు అందకుండా చేస్తుంది. అందువల్ల, తల్లిదండ్రులు పిల్లలకి విటమిన్స్, ఫైబర్ రెండూ అందేలా చూసుకోవడానికి ప్యూరీ చేసిన, గుజ్జులా చేసిన పండ్లని ఇవ్వడం మంచిది. పిల్లలకి అన్ని రుచులు పరిచయం చేయాలనుకోవడంలో తప్పులేదు. కానీ, వారికి సరైన వయసులోనే తినిపించాలి. అలా కాదని ముందుగానే వారికి తినిపిస్తే వారి ఆరోగ్యంపై నెగెటివ్ ఎఫెక్ట్ పడడమే కాకుండా, ఫ్యూచర్‌లో పిల్లలు ఆ రుచుల్నే కోరుకుంటారు. అందుకే, ముందునుంచే పిల్లలకి సరైన ఆహారం, పోషకాహారం ఇవ్వడం మంచిది. షుగర్, ఉప్పు, జంక్ ఫుడ్ వంటివాటికి దూరంగా ఉంచుతూ మంచి ఆహారం ఇస్తూ వారి ఆరోగ్యానికి భరోసానివ్వండి.

## నానబెట్టిన అంజీర్ ప్రయోజనాలు..!



ఆరోగ్యాన్ని కాపాడడంలో అంజీర్ పండ్లకు విశిష్టమైన స్థానం ఉంది. పురాతన కాలం నుంచే ఆయుర్వేదంలో ఈ పండ్లను ఆరోగ్యవర్ధక ఆహారంగా పేర్కొన్నారు. వీటిలో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని రోగాల నుండి రక్షించి, శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మరియు రక్త ప్రసరణ సవ్యంగా జరుగుతుంది. అంతేకాకుండా పురుషుల సంతానోత్పత్తి సమస్యలను కూడా తగ్గించడంలో ఇవి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉండడం వలన మలబద్ధకం సమస్య తగ్గుతుంది. పేగులు శుభ్రంగా ఉండి, జీర్ణక్రియ సవ్యంగా కొనసాగుతుంది. అంజీర్ పండ్లలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు రక్తపోటును నియంత్రించి గుండె వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అలాగే అంజీర్ ఆకుల రసం మధుమేహ రోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఇన్సులిన్ ప్రభావాన్ని పెంచి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎముకలు, దంతాలకు కూడా ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అంజీర్‌లో ఉండే కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి పదార్థాలు ఎముకలను బలపరచి దృఢంగా ఉంచుతాయి. అదనంగా, విటమిన్ సి, విటమిన్ కె మరియు ఇతర యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. వీటిలో ఉండే సహజ చక్కెరలు శరీరానికి తక్షణ శక్తిని అందించి అలసటను తగ్గిస్తాయి. అంజీర్ పండ్లు రక్త ప్రసరణను కూడా మెరుగుపరుస్తాయి. రక్త ప్రవాహం సవ్యంగా ఉన్నప్పుడు లైంగిక అవయవాలకు తగిన రక్త సరఫరా జరుగుతుంది. దీని వలన అంగస్తంభన నాణ్యత మెరుగుపడి, సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. ఆధునిక జీవనశైలిలో కలుషితం, ఒత్తిడి వంటి కారణాల వల్ల శరీరంలో ఆక్సిడేటివ్ ఒత్తిడి పెరుగుతుంది. ఇది స్పెర్మ్ డిఎన్ఎ ను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అయితే అంజీర్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఈ హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను నిర్మూలించి స్పెర్మ్ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఇవి హార్మోన్ల సమతుల్యతను నిలబెట్టి పునరుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎండిన అంజీర్ పండ్లను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం తినడం అత్యంత ప్రయోజనకరం. వీటిని స్మూతీస్, సలాడ్లు లేదా పాలతో కలిపి కూడా తీసుకోవచ్చు. అయితే ఇవి అధికంగా తీసుకుంటే విరేచనాలు లేదా కడుపు అసౌకర్యం కలిగించే అవకాశం ఉంటుంది.

## ముంచుకొస్తున్న మరో మహమ్మారి..!



కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈ సంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వ్యాప్తి సాధారణం కంటే ఐదు వారాల ముందుగానే వచ్చింది, ఇది ఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుంది. ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి. అధికారుల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది.

## చిన్నారుల్లో డయాబెటిస్! అరుదైన వ్యాధి లక్షణాలు




ఇటీవల కాలంలో మధుమేహం (డయాబెటిస్) వ్యాధి కేవలం వృద్ధులు లేదా మధ్య వయస్సు వారికి మాత్రమే పరిమితం కాకుండా, చిన్నారులను కూడా ప్రభావితం చేస్తోందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. తాజాగా ఇంగ్లాండ్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఆరు నెలల లోపు వయస్సు ఉన్న శిశువుల్లో మాత్రమే కనిపించే ఒక కొత్త, అరుదైన రకం డయాబెటిస్‌ను గుర్తించారు. ఈ పరిస్థితి ఎందుకు వస్తుంది, చిన్నారుల్లో దీన్ని ఎలా గుర్తించాలో శాస్త్రవేత్తలు వివరించారు. వారి ప్రకారం, ఈ అరుదైన మధుమేహం ‘వీజువీ167’ జన్యువులో జరిగే మ్యుటేషన్ (జన్యు మార్పు) కారణంగా ఏర్పడుతుంది. ఇది టైప్ 1, టైప్ 2, టైప్ 3 డయాబెటిస్‌లకు భిన్నంగా ఉంటుంది. సాధారణంగా టైప్ 1 డయాబెటిస్‌లో శరీర రోగనిరోధక వ్యవస్థ ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను నాశనం చేస్తుంది, టైప్ 2 డయాబెటిస్‌లో శరీరం ఇన్సులిన్‌ను సరిగా ఉపయోగించుకోలేకపోతుంది. టైప్ 3 డయాబెటిస్ అనేది మెదడు అభివృద్ధికి సంబంధించిన అరుదైన వ్యాధిగా పరిగణించబడుతుంది. అయితే, ‘వీజువీ167’ మ్యుటేషన్ వల్ల కలిగే ఈ కొత్త రకం మధుమేహంలో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలు సక్రమంగా పనిచేయవు, ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటాయి. ఈ జన్యు మార్పు కారణంగా బాధపడే చిన్నారుల్లో తరచుగా దాహం వేయడం, బరువు తగ్గడం, అలసట, రక్తంలో చక్కెర అధికంగా ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంతమంది పిల్లల్లో మైక్రోసెఫాలీ (తల పరిమాణం చిన్నగా ఉండటం), మెదడు అభివృద్ధి లోపాలు, మూర్ఛ (సీజర్స్) వంటి నాడీ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శాస్త్రవేత్తల ప్రకారం, ఈ వ్యాధి జీవితాంతం కొనసాగవచ్చు లేదా కొన్ని నెలల తర్వాత స్వయంగా తగ్గిపోవచ్చు. అయితే, కొన్నిసార్లు ఇది మళ్లీ పునరావృతం కావచ్చని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రకం డయాబెటిస్‌కు శాశ్వత చికిత్స అందుబాటులో లేకపోయినా, ఇన్సులిన్ థెరపీ ద్వారా రక్త చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చని చెప్పారు. అదనంగా, జన్యు పరీక్షలు మరియు మూల కణ నమూనాల విశ్లేషణ ద్వారా ఈ వ్యాధిని ఖచ్చితంగా గుర్తించవచ్చని పరిశోధకులు తెలిపారు.

# మాది న్యాయబద్ధమైన కోరిక..



**న్యూఢిల్లీ :** తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42% రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. 42% కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరపున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి (ఈనెల 16) కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42% రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ ఈరోజు (మంగళవారం) భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# కాంగ్రెస్ పాలనలో కుప్పకూలుతున్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

మొదటి సారి అన్నారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో సాధారణంగా వినియోగం పెరిగి, పాజిటివ్ ద్రవ్యోల్బణం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కానీ, నెగిటివ్ ద్రవ్యోల్బణం నమోదు కావడం రాష్ట్ర ఆర్థిక విధానాల ఫెయిల్యూర్ అన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ, రేవంతు రెడ్డి దుర్మార్గ పాలన, ఆర్థిక అరాచకత్వం వల్ల రాష్ట్రం ఆర్థిక తిరోగమనం వైపు పయనిస్తున్నదని మండి పడ్డారు. రేవంతు రెడ్డి ఇప్పటికైనా బుల్డోజర్ విధానాలు, ప్రతీకార రాజకీయాలు మానుకొని నీపాలనలో నానాటికి చతికిల పడిపోతున్న రాష్ట్ర ఆర్థిక వృద్ధి మీద దృష్టి సారించు.

**హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ సిద్ధాంతమా..?**



గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా..? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమిషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?' అని ప్రశ్నించారు. 'కమిషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?' అని హరీశ్‌రావు నిలదీశారు. 'మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సమస్యలకు పరిష్కారం ఎలా చూపుతారు? గణితం ఉపాధ్యాయులను నియమిం చాలని నిన్న మెదక్ జిల్లా చేగుంట గురుకులం విద్యార్థులు రోడ్డెక్కారు? పురుగులన్నం మాకొద్దు అంటూ నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు? గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థుల ను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు' అని మండిపడ్డారు. 'గ్రీన్ చానెల్లో గురుకులాలు, వసతి గృహాల బిల్లులు చెల్లిస్తామన్న మాటలు ఇంకెప్పుడు కార్యరూపం దాల్చుతాయి? ఫోటోలకు ఫోజులు ఇవ్వడం, ఏదో చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంవల్ల గురుకులాల్లో సమస్యలు తీరవు. గురుకులాల కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, గురుకులాల అద్దె బకాయిలు, నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు, మెస్, కాస్మొటిక్, స్టిచ్చింగ్ ఛార్జీలు వెంటనే చెల్లించాలి. 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో ఓట్ చోరీ కలకలం




**హైదరాబాద్ :** దరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఫేక్ ఓట్ల కలకలంపై అధికారులు విచారణ జరిపారు. యూసుఫ్ గూడలోని ఒకే ఇంట్లో 43 ఓట్లు ఉన్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీంతో యూసుఫ్ గూడ డివిజన్ 246 బూత్ ఓటర్ జాబితాపై గందరగోళంపై అధికారులు విచారణ జరిపారు. సంస్కృతి అవెన్యూకి వచ్చిన విచారణ జరిపిన ఎన్నికల అధికారులు అపార్ట్ మెంట్ కు ఒకే ఇంటి నెంబర్ ఉండటంతో అందరికీ సేమ్ డోర్ నెంబర్ వచ్చిందని తెలిపారు. 5 అంతస్తుల్లో అపార్ట్ మెంట్ ఉండగా అందులో 15 ఫ్లాట్స్ లో నివాసం ఉంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఓటర్ లిస్టులోనూ ఇవే పేర్లు ఉన్నాయి. ఎవరైనా చనిపోతే మాత్రమే ఓట్లను తొలగించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉపఎన్నికల సమయంలో ఓటర్ లిస్టులో భారీ మార్పులకు అవకాశం తక్కువ అని అధికారులు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు తొలి రోజు 10 నామినేషన్ల దాఖలయ్యాయి. 10మంది అభ్యర్థుల 11 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉపఎన్నికకు స్వతంత్ర అభ్యర్థి సిలివేరు శ్రీకాంత్ తొలి నామినేషన్ దాఖలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. 14న ఫలితాలు వెల్లడి కాబోతున్నాయి. ఒక అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్లు వేశారు. దీంతో 11 నామినేషన్ పత్రాలు వచ్చాయి. దీనికి సంబంధించిన సమాచారం రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. 19, 20వ తేదీలలో సెలవులు ఉంటాయని అప్పుడు నామినేషన్లు స్వీకరించము అని చెప్పారు. 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 22న స్క్రూటీని ఉంటుందన్నారు. బోగస్ ఓట్ల అంశంపైనా రిటర్నింగ్ అధికారి స్పందించారు. దీనికి సంబంధించి ఎంక్వైరీ అధికారిగా యూసుఫ్ గూడ డిప్యూటీ కమిషనర్ ను పెట్టామన్నారు. ఆయన పూర్తి సమాచారాన్ని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారికి అందజేస్తారు. ఇప్పుడున్న ప్రాథమిక సమాచారం మేరకు ఇవి గతం నుంచే ఉన్న ఓట్లు, ఇప్పుడు ఉప ఎన్నిక సందర్భంగా నమోదైన ఓట్లు కావు అనేది రిటర్నింగ్ ఆఫీసర్ చెబుతున్నారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చాలా సాఫీగా సాగింది.

**భారీగా దొంగ ఓట్లు**

దాదాపు 20వేల దొంగ ఓట్లు ఉన్నట్లు తమకు అనుమానం ఉందన్నారు. దొంగ ఓట్లతో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందన్నారు. అధికార ఎమ్మెల్యేలు స్వయంగా వరల్డ్ బ్యాంక్ కి అర్జీలు పెట్టుకుంటున్నారని విమర్శించారు. దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసిన కేటీఆర్.. ఎన్నికల సంఘానికి మూడు విజ్ఞప్తులు ఇచ్చారు. ఓట్ల చోరీపై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరగాలని, క్షేత్రస్థాయిలో కుమ్మక్కైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ ముగిసేలోపు విచారణ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "రాహుల్ గాంధీ అక్కడ ఓట్ల చోరీ అని గగ్గోలు పెడుతున్నారు. తెలంగాణలో మాత్రం వారే దొంగ ఓట్లతో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దొంగ ఓట్లపై ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. విచారణ కోరాం. కాంగ్రెస్ పార్టీ 20 వేల వరకు దొంగ ఓట్ల కోసం ప్రణాళికలు రచించింది. నియోజకవర్గంలో ఒక ఇంట్లో 250 ఓట్లు, మరో ఇంట్లో 180, ఇంకొక ఇంట్లో 80, మరొక ఇంట్లో 90 ఓట్లు ఉన్నాయి. ఒక ఇంట్లో 24 ఓట్లు ఉన్నాయి. తనిఖీకి వెళ్లినప్పుడు వారంతా ఎవరో తనకు తెలియదని ఇంటి యజమాని చెప్పారు. అక్కడికి వెళ్లి చూస్తే అవన్నీ దొంగ ఓట్లు అని తేలింది" అని కేటీఆర్ అన్నారు.

## సుప్రీం కోర్టు మెట్లెక్కిన సర్కార్

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు అంతకుమించి ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు 'ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా', 'జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసుల్లో స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం తమ పిటిషన్లో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అవసరమైన ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను కూడా పాటించినట్లు తెలిపింది. గతంలో మహారాష్ట్రలో జరిగిన వికాస్ కిషన్‌రావ్ గవ్లీ కేసులో సుప్రీంకోర్టు ఈ విధానాన్ని స్పష్టంగా వివరించిందని పిటిషన్‌లో ప్రస్తావించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే ముందు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం జరిపిందని తెలిపింది. 2024?25లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల ఆధారిత సర్వే ప్రకారం రాష్ట్రంలో 56.33 శాతం బీసీ జనాభా ఉంది. దాని ఆధారంగా రిజర్వేషన్లను 42% గా నిర్ణయించినట్లు వివరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342-ఎ(3) కింద రాష్ట్రాలకు ఉన్న అధికారాల ప్రకారం కసరత్తు చేసి నిర్ణయం తీసుకున్నాం. ఇలాంటి అధ్యయనాన్ని సుప్రీంకోర్టు 'రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర' కేసులో సమర్థించిందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. సమగ్ర సర్వే ఆధారంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి సర్వే డేటాను విశ్లేషించామని తెలిపింది. ఆ కమిషన్ చేసిన సిఫార్సుల తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపినట్లు సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు – 2025ను మార్చి 17, 18 తేదీల్లో శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాతే తెలంగాణ గవర్నర్ ఆమోదానికి పంపినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**హైకోర్టు తీర్పుపై సుప్రీం ఏమంటుందో..**

రిజర్వేషన్లు 50 శాతాం పరిమితి అనేది రాజ్యాంగ ప్రకారం కాదని, కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అని తెలిపింది. పరిస్థితుల ఆధారంగా రిజర్వేషన్ల పరిమితి పెంపునకు అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో సడలింపు ఇవ్వాలి. కనుక దీన్ని ప్రత్యేక కేసుగా భావించాలని.. జనహిత్ అభియాన్ కేసు తీర్పులో ఈ అంశాన్ని పేర్కొన్నారు. అది దృష్టిలో ఉంచుకుని జీవో9 జారీ చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్ తెలిపింది. కనుక హైకోర్టు స్టే ఎత్తివేసి.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకునేలా అనుమతి ఇవ్వాలని పిటిషన్లో కోరింది.


## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
## మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్:** సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పనిచేస్తున్నారని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో వెంగళరావునగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందన్నారు. ఎన్నికల చివరి రోజు వరకు కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా మెరుగైన ఫలితాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆ టీచర్ల నియామక పరీక్ష చెల్లదు

-మొదటిపేజీ తరువాయి



కిందికే వస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 21న హైకోర్టు సూచించినట్లుగానే నియామకాల కోసం మళ్లీ తాజాగా తెలుగు, ఆంగ్ల భాషల్లో పరీక్ష నిర్వహించాలని తెలిపింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ రెసిడెన్షియల్? ఎడ్యుకేషనల్? ఇన్?స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు దాఖలు చేసిన పిటిషన్?ను జస్టిస్? జె.కె మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు వెలువరించింది.

**అధికారులు స్పందించకపోవడంతో హైకోర్టుకు**

2023 ఆగస్టు 1న నిర్వహించిన పరీక్షను ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడంపై కొందరు విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం బోర్డు వైఖరిని తప్పుబట్టింది. దీంతో ఆ పరీక్ష రద్దు చేసి మళ్లీ తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహించాలని 2024 ఏప్రిల్? 4న ఆదేశించింది. ఆ తీర్పును సవాల్? చేస్తూ బోర్డు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది.

**రెండు తీర్పులను సవాల్ చేస్తూ**

డివిజన్ బెంచ్ కూడా ఆ తీర్పును సమర్థిస్తూ 2025 ఏప్రిల్? 21న ఉత్తర్వులు జారీ చేసింది. నోటిఫికేషన్ నెం.07/2023ను ఉల్లంఘించకుండా సాధ్యమైనంత త్వరగా మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్దేశించింది. ఆ రెండు తీర్పులను సవాల్? చేస్తూ బోర్డు ఈ ఏడాది జులై 26న సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. సోమవారం బోర్డు తరఫును హాజరైన సీనియర్? న్యాయవాది గౌరవ్? అగర్వాల్? వాదనలు వినిపించారు. ఈ నియామక పరీక్షలో అర్హత సాధించని అభ్యర్థులు ఫలితాలు వెల్లడించిన తర్వాత నోటిఫికేషన్?ను సవాల్? చేశారని, అందువల్ల పరీక్ష వాదనలను పరిగణనలోకి తీసుకోరాదని కోరారు. 88 ఖాళీల ఉండగా, 5000 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని, ఆ ఫలితాలు ఇప్పటికే వెల్లడయ్యాయని, మళ్లీ పరీక్ష నిర్వహిస్తే అర్హత సాధించిన అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవుతాయని కోర్టు దృష్టికి తెచ్చారు.

**కోర్టుకు వెళ్లిన 9 మంది అభ్యర్థులు**

ఈ పరీక్ష రాసిన వారిలో కేవలం 9 మంది అభ్యర్థులు మాత్రమే కోర్టుకు వెళ్లారని, వారికి మాత్రమే రెండు భాషల్లో పరీక్ష నిర్వహిస్తామని, అందుకు అనుమతించాలని కోరారు. ఈ వాదనలతో జస్టిస్? జె.కె మహేశ్వరి విభేదించారు. 'నియామక ప్రకటనలోని అంశాలను ఉల్లంఘించారు. ఆ వాదనలు చెల్లుబాటు కావ'ని స్పష్టం చేస్తూ పిటిషన్?ను కొట్టేశారు. మళ్లీ పరీక్ష నిర్వహించేందుకు అయ్యే ఖర్చులన్నీ తప్పు చేసిన అధికారి నుంచి రాబట్టాల్సి ఉంటుందని ఈ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

# 15 మిలియన్ డాలర్ల పెట్టుండి



**న్యూఢిల్లీ :** విశాఖలో గూగుల్ పెట్టబోయే పెట్టుబడి మరో ఐదు బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇప్పటి వరకూ పది బిలియన్ డాలర్లను వచ్చే ఐదేళ్లలో పెట్టుబడిగా పెడతారని అనుకున్నారు. కానీ అది పదిహేను బిలియన్ డాలర్లకు పెంచినట్లుగా ఒప్పందం సమయంలో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. విశాఖ పట్నం ఎఐ హబ్ భారతదేశ డిజిటల్ భవిష్యత్తుకు ల్యాండ్ మార్క్ పెట్టుబడి ఇది అమెరికా వెలుపల మా అతిపెద్ద హబ్‌గా ఉంటుంది, భారత్‌తో పాటు ఆసియా దేశాలకు కూడా సేవలు అందిస్తుంది అని గూగుల్ క్లౌడ్ సిఇఓ థామస్ కురియాన్ ప్రకటించారు. ఈ ఒప్పందం తర్వాత గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ట్విట్టర్ లో స్పందించారు. భారత ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాని.. విశాఖపట్నంలో మా మొదటి హబ్ ప్రణాళికలు పంచుకున్నానని తెలిపారు. ఇది ల్యాండ్‌మార్క్ డెవలప్‌మెంట్. గిగావాట్ స్థాయి కంప్యూట్ కెపాసిటీ, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, పెద్ద ఎత్తున ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఇది భారతదేశ ఆవిష్కరణలను వేగవంతం చేస్తుందని సుందర్ పిచాయ్ ప్రకటించారు. గూగుల్ ఎఐ హబ్ వల్ల పెద్ద ఎత్తున క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. భారతీయ సంస్థలు, డెవలపర్లు, యూజర్లకు కట్టింగ్-ఎడ్జ్ టెక్నాలజీని అందించి, దేశవ్యాప్తంగా ఆవిష్కరణలు, ఉద్యోగాల సృష్టిని వేగవంతం చేస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న ఈ 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ భారతదేశంలోనే అతిపెద్దది. గిగావాట్ స్థాయి కంప్యూటింగ్, ఆధారిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ? మోడల్స్ ట్రైనింగ్, డెవలప్‌మెంట్‌కు అవసరమైన సూపర్ కంప్యూటర్ స్థాయి పవర్. కొత్త అంతర్జాతీయ సబ్‌మెరైన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ , గూగుల్ గ్లోబల్ ఫైబర్-ఆప్టిక్ నెట్‌వర్క్‌తో ఇంటిగ్రేట్ అవుతుంది. ఇది డేటా ట్రాన్స్‌ఫర్ స్పీడ్‌ను 100 రెట్లు పెంచుతుంది. పెద్ద ఎత్తున పర్యావరణ స్నేహపూర్వక ఎనర్జీ సోర్సెస్, సోలార్ , విండ్ పవర్‌తో పనిచేస్తుంది. ఇది ఆపరేష న్‌లకు అవసరమైన భారీ ఎనర్జీని సస్టైనబుల్‌గా అందిస్తుంది. ఈ పెట్టుబడి భారత మిషన్‌కు కీలకం. ప్రొఫెషనల్స్‌కు స్కిల్ డెవలప్‌మెంట్, డిజిటల్ ఎకానమీకి బూస్ట్ ఇస్తుందని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 1.8 లక్షలకు పైగా ఉద్యోగాలు (డైరెక్ట్ ఽ ఇన్‌డైరెక్ట్) యువతకు లభిస్తాయి. విశాఖపట్నాన్ని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చుతుంది. భారతీయ స్టార్టప్‌లు, సంస్థలు గూగుల్ టూల్స్ (జెమిని, వెర్సటైల్ మోడల్స్)ని ఉపయోగించి, హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ వంటి రంగాల్లో ఆవిష్కరణలు చేయవచ్చు. అదాని గ్రూప్ కూడా గూగుల్ తో జత కట్టింది. అదాని గూగుల్ పార్ట్‌నర్‌షిప్‌తో విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ నిర్మిస్తున్నాము. డిమాండ్‌లకు స్పెషల్‌గా డిజైన్ చేసినది అని ప్రకటించారు. భారతీ ఎయిర్‌టెల్ కూడా డేటా సెంటర్ నిర్మాణంలో భాగస్వామిగా ఉంది. ప్రాజెక్ట్ 5 సంవత్సరాల్లో పూర్తవుతుంది. మొదటి ఫేజ్‌లో డేటా సెంటర్ నిర్మాణం, 2026లోపు ఆపరేషన్స్ మొదలవుతాయి. గూగుల్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లు, లోకల్ డెవలపర్ కమ్యూనిటీలకు సపోర్ట్ కూడా భాగమవుతాయి. ఈ పెట్టుబడి గ్లోబల్ టెక్ జెయింట్స్ మధ్య పోటీలో భాగం ? అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా భారత్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్స్ పెంచుతున్నాయి.

**ఏఐ హబ్ అవుతుంది**

టెక్నాలజీ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా విశాఖపట్నానికి భారీ గుర్తింపు లభించనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్, తమ మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దీనిపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియాలో స్పందించారు. భారతదేశంలో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కీలక ముందడుగు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్, "విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న గూగుల్ తొలి ఏఐ హబ్ ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకోవడం చాలా సంతోషంగా అనిపించింది. ఇవాళ జరిగింది ఒక చారిత్రాత్మక పరిణామం" అని పేర్కొన్నారు. ఈ హబ్ కేవలం ఒక కార్యాలయంగా కాకుండా, అత్యంత శక్తివంతమైన సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని వివరించారు. ఈ ఏఐ హబ్ ద్వారా గిగావాట్ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలను ఒకేచోట అనుసంధానించనున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా గూగుల్ తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడంతో పాటు, ఆర్థిక వృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గూగుల్ తీసుకున్న ఈ నిర్ణయంతో విశాఖ నగరం గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో కీలక స్థానాన్ని సంపాదించుకోనుంది.

# బీజేపీ తొలి జాబితా రెడీ



**న్యూఢిల్లీ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఔఅం కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్ధుబాటు కొలిక్కి వచ్చింది. అంతా ఊహించినట్లుగానే బీజేపీ 101 స్థానాల్లో పోటీకి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే భారతీయ జనతా పార్టీ మంగళవారం (అక్టోబర్ 14) ఎన్నికలకు తన మొదటి జాబితాను విడుదల చేసింది. జాబితా ప్రకారం, నంద్ కిషోర్ యాదవ్‌కు నిరాశ ఎదురైంది. రత్నేష్ కుష్వాహాకు పాట్నా సాహిబ్ నుండి పోటీ చేసే అవకాశం లభించింది. ఈ జాబితాలో మొత్తం 71 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కమలం పార్టీ. మిగిలిన సీట్లకు అభ్యర్థులను రెండవ జాబితాలో ప్రకటిస్తారు. నంద్ కిషోర్ యాదవ్ తో పాటు, మంత్రి మోతీలాల్ ప్రసాద్ టికెట్ ఎన్నికల బరి నుంచి తప్పించారు. రామ్‌సురత్ రాయ్ టికెట్ ఔరాయ్‌కు టికెట్ దక్కలేదు. ఎమ్మెల్సీ, ఆరోగ్య మంత్రి మంగళ్ పాండే సివాన్ నుంచి బరిలోకి దిగుతున్నారు. జెడియు మాజీ ఎంపి సునీల్ కుమార్ పింటు తిరిగి బీజేపీలోకి వచ్చారు. ఆయన సీతామర్హి స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్నారు తన టికెట్ కట్ అయిన తర్వాత, నంద్ కిషోర్ మాట్లాడుతూ, "నేను బీజేపీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. పార్టీ నాకు చాలా ఇచ్చింది. పార్టీతో నాకు ఎటువంటి ఫిర్యాదులు లేవు. కొత్త తరానికి స్వాగతం." అంటూ పేర్కొన్నారు. "పాట్నా సాహిబ్ అసెంబ్లీ ప్రజలు నన్ను వరుసగా ఏడుసార్లు గెలిపించారు. బీజేపీ అభ్యర్థిగా నాపై చూపిన ఆప్యాయత, ప్రేమను నేను ఎప్పటికీ మర్చిపోలేను" అని అన్నారు. మరోవైపు, బీజేపీ ఖజౌలి నుండి అరుణ్ ప్రసాద్‌ను పోటీకి దింపింది. ఈ సీటు ఉపేంద్ర కుష్వాహాకు వెళ్తుందని చర్చ జరిగింది. తారాపూర్ నుండి టికెట్ దక్కించుకున్న తర్వాత, సామ్రాట్ చౌదరి మాట్లాడుతూ, "2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ప్రకటించిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రధాని మోదీ, సీఎం నితీష్ కుమార్ కృషి, ఔఅం ఐక్యత, అందరి కృషి కారణంగా, ప్రతి సీటులో విజయం సాధిస్తాము" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే, బీహార్‌లో ఈసారి రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. మొదటి దశ నవంబర్ 6న, రెండవ దశ నవంబర్ 11న జరుగుతుంది. మొదటి దశకు నామినేషన్ ప్రక్రియ జరుగుతోంది. అభ్యర్థులు అక్టోబర్ 17 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# కాంగ్రెస్ కూటమికి మజ్లీస్ షాక్




**పాట్నా :** హార్‌లో మరోసారి కాంగ్రెస్ కూటమికి షాక్ ఇచ్చేందుకు ఎంఐఎం సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఓట్లు చీల్చి హస్తం కూటమికి గట్టి ఝలక్ ఇచ్చిన మజ్లీస్.. ఈ సారి కూడా ఎన్నికల బరిలో నిలిచింది. ఇప్పటికే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో 32 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సాధారణంగా ప్రధాన పార్టీలు పాట్నా నుంచి జాబితాలు ప్రకటిస్తుండగా.. ఎంఐఎం ఆ సంప్రదాయాన్ని పక్కన పెట్టి ముస్లిం జనాభా అధికంగా ఉన్నకిషన్‌గంజ్‌లోని సింఘియా ప్రాంతంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఈ జాబితాను ప్రకటించడం గమనార్హం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, జాతీయ ప్రతినిధి ఆదిల్ హుసైన్ కలిసి మీడియా ముందు అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఎంఐఎం ప్రకటించిన 32 స్థానాలు మొత్తం 16 జిల్లాలకు చెందినవి. ముఖ్యంగా ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది. కిషన్‌గంజ్, కోచాధామన్, బహదుర్‌గంజ్, ఠాకుర్‌గంజ్, అమౌర్, బాయసీ, కస్బా, బలరాంపూర్, ప్రాణ్‌పూర్, మనిహారి, బరారి, కద్వా, హాట్, అరరియా నియోజకవర్గాలు దీన్ని పరిధిలోకి వస్తాయి. సీమాంచల్‌తో పాటు గయా, దర్భంగా, భాగల్పూర్, సివాన్, గోపాల్‌గంజ్ వంటి ఇతర జిల్లాల్లో కూడా అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే లక్ష్యాన్ని ఎంఐఎం స్పష్టం చేసింది.

ఆర్జేడీతో పొత్తు ప్రతిపాదన విఫలం..!

పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్ర రాజకీయాల్లో మూడో ఫ్రంట్‌గా రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. సెక్యులర్ ఓట్ల విభజన×× జరగకుండా ఉండేందుకు తాము ఆర్జేడీతో పొత్తుకు ప్రతిపాదనలు పంపించామని.. కానీ వారు స్పందించకపోవడంతో స్వతంత్రంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమానత్వం, ప్రాంతీయ సమతుల్యతకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. త్వరలో విడుదల చేసే మిగతా జాబితాలలో మహిళలకు గౌరవప్రదమైన ప్రాతినిధ్యం కల్పిస్తామని ఇమాన్ హామీ ఇచ్చారు. ఎంఐఎం ఈ నిర్ణయం ద్వారా సీమాంచల్ ప్రాంతాన్ని తమ మద్దతు బేస్‌గా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ఎన్నికల్లో కిషన్‌గంజ్‌లో విజయం సాధించిన ఎంఐఎం, ఈసారి మరిన్ని స్థానాల్లో విజయంపై దృష్టి సారించింది. ఎంఐఎం ఏకపక్ష నిర్ణయం కారణంగా ముస్లిం ఓట్లు చీలిపోయి ఆర్జేడీ ? కాంగ్రెస్ కూటమికి నష్టం జరగడంతో పాటు రాష్ట్ర రాజకీయాలు కొత్త మలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ తొలి జాబితా విడుదల బీహార్ ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.

## కదులుతున్న బస్సులో మంటలు




రాజస్థాన్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. దాంతో పది నుంచి 12 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెళితే.. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ప్రైవేటు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు పిల్లలు, నలుగురు మహిళలు ఉన్నట్లుగా తెలుస్తున్నది. గాయపడ్డ వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తీవ్రమైన గాయాలైన వారిని జోధ్‌పూర్‌కు తరలించారు. కదులుతున్న బస్సుల్లోనే ఒక్కసారిగా పొగలు వచ్చాయి. కొద్ది నిమిషాల్లోనే బస్సంతా మంటలు వ్యాపించాయి. సమాచారం మేరకు.. జైసల్మేర్-జోధ్‌పూర్ హైవేలోని థైయత్ గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 57 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఎప్పటిలాగే మధ్యాహ్నం 3 గంటలకు జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు బయలుదేరింది. దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, ప్రయాణికులు తేరుకునే లోపే బస్సంతా మంటలు వ్యాపించాయి. బస్సులో ఉన్న చిక్కుకున్న వారంతా కేకలు వేశారు. పలువురు ప్రయాణికులు కిటికీలు పగులగొట్టి బయటపడ్డారు. చాలా మంది లగేజీ అంతా మంటల్లో కాలిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులంతా అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్, పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించి ఫైర్ ఇంజిన్లతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, బస్సులో మంటలు వ్యాపించడానికి కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బస్సు ఇంజిన్ లేదంటే వైరింగ్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రమాదంలో చాలామంది ప్రయాణికు ముఖాలు, చేతులు, కాళ్లు, పలుచోట్ల కాలిన గాయాలయ్యాయి.

## సమాఖ్య వ్యవస్థకు ఏమైంది?



తమిళనాడు మద్యం కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తు జరుపుతోన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్న రాష్ట్ర పోలీసుల హక్కులను లాగేసుకోవడం లేదా? అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా సమాఖ్య వ్యవస్థ సంగతేంటని మరోసారి నిలదీసింది. "రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడం లేదా? మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీ సొంతంగా దర్యాప్తు చేస్తారా? సమాఖ్య వ్యవస్థకు ఏమైంది..? ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదా? శాంతి భద్రతలను ఎవరు నియంత్రిస్తారు. గత ఆరేళ్లలో ఈడీకి సంబంధించి ఎన్నో కేసులు చూశాను. మళ్లీ నేనేం చెప్పదలచుకోలేదు" అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. తమిళనాడులో మద్యం రిటైలర్ 'టాస్మాక్'లో అవకతవకలకు సంబంధించి రాష్ట్ర పోలీసులు, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో మార్చిలో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో సోదాలు జరిపింది. మే నెలలో సంబంధిత అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. చివరకు ఈ వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరుకుంది. విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఈడీ అన్ని హద్దులు దాటుతోందని, సమాఖ్య పాలన భావనను ఉల్లంఘిస్తోందని ఆక్షేపించింది. టాస్మాక్‌పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తుపై స్టే విధించగా.. తాజాగా విచారణ పునఃప్రారంభించింది. ఈ నేపథ్యంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం మరోసారి ఈడీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది.

## అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే




బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో కేంద్ర ఎన్నికల కమిషన్ అక్కడి రాజకీయ పార్టీలకు కీలక ఆదేశా లు జారీచేసింది. ఎన్నికల ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకో వాలని సూచించింది. ఈ మేరకు మంగళవారం అన్ని పార్టీలకు మార్గదర్శకాలు ఇచ్చింది. అభ్యర్థులు సోషల్ మీడియాతో సహా ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఏదైనా రాజకీయ ప్రకటనలను ప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి ముందు మీడియా సర్టిఫికేషన్ తీసుకోవడం, మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు ధ్రువీకరణ పత్రం పొందడాన్ని ఈసీ తప్పనిసరి చేసింది. రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ అధికారులు పేర్కొన్నా రు. రాజకీయ ప్రకటనల కోసం ముందస్తు ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి జిల్లా, రాష్ట్రస్థాయిలో పలు మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రాజకీయ పార్టీలపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 75 రోజులలోపు ప్రచార ఖర్చుల పూర్తి వివరాలను రాజకీయ పార్టీలు సమర్పించాలని ఈసీ సూచించింది.



# లిటిల్ హార్ట్స్ మౌళికి భారీ రెమ్యునరేషన్‌తో మైత్రీ సినిమా!

లిటిల్ హార్ట్స్ సినిమాతో నటుడు మౌళి భారీ క్రేజ్ తెచ్చుకున్నాడు. గతేడాదిలో 'హ్యాష్‌ట్యాగ్ 90%ం%' అనే వెబ్ సిరీస్‌తో యూత్‌కు బాగా దగ్గరైన మౌళి తన టైమింగ్ డైలాగ్స్‌తో గుర్తింపు సంపాదించాడు. హీరోగా తొలి సినిమా 'లిటిల్ హార్ట్స్'తో బాక్సాఫీస? వద్ద కాసుల వర్షం కురిపించాడు. ఇప్పుడు పెద్ద నిర్మాతలు కూడా తనతో ఒక సినిమా చేద్దాం అనుకునే రేంజ్‌కు చేరుకున్నాడు. కొత్త దర్శకులు కూడా ఇప్పటికే స్టోరీ చెప్పేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఒక భారీ నిర్మాణ సంస్థ నుంచి మౌళికి బిగ్ ఆఫర్ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన లిటిల్ హార్ట్స్ బాక్సాఫీస్ వద్ద రూ. 40 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. ఓటీటీలో కూడా ఈ చిత్రం దూసుకుపోతుంది. దీంతో అతని మార్కెట్ కూడా పెరిగింది. ఇప్పుడు మౌళికి ఏకంగా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి సినిమా ఆఫర్ ఇవ్వడమే కాకుండా అడ్వాన్స? కూడా ఇచ్చేశారని తెలుస్తోంది. ఏకంగా రూ. కోటి రెమ్యునరేషన్ కూడా వారు ఇస్తామని చెప్పినట్లు సమాచారం. కేవలం రెండో సినిమాకే ఈ రేంజ్ రెమ్యునరేషన్ ఇస్తామని చెప్పడం పెద్ద విషయమేనని చెప్పాలి. ఒక సినిమా హిట్ అయినప్పటికీ మరో ఛాన్స్ రావడం కష్టంగా ఉన్న ఈరోజుల్లో ఒక పెద్ద నిర్మాణ సంస్థ తన వద్దకే వచ్చి ఇలా ఆఫర్ ఇవ్వడం అంటే సాధారణ విషయం కాదు. దీనంతటికీ కారణం మౌళికి యూత్‌తో బాగా కనెక్ట్ ఉంది. సోషల్‌మీడియాలో భారీ ఇమేజ్ ఉంది. అందుకే తనకు మైత్రీ మూవీస్ సినిమా అవకాశం ఇచ్చినట్లు టాక్. ఈ సినిమా గురించి మరిన్ని వివరాలు త్వరలో రావచ్చు.




# డిఫరెంట్ లుక్‌లో శ్రీలీల.. పోస్ట్ వైరల్

యంగ్ సెన్సేషన్ శ్రీలీల.. ఈ ఏడాది 'రాబిన్‌హుడ్', 'జూనియర్' సినిమాలతో వచ్చింది. కానీ ఈ రెండు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలయ్యాయి. ఈనెల 31న 'మాస్ జాతర' మూవీతో రానుంది. దీనిపై పెద్దగా అంచనాలైతే లేవు. ఇవి కాకుండా తెలుగు, తమిళ, హిందీలో తలో చిత్రం చేస్తోంది. ఇప్పుడు ఇన్ స్టాలో కొత్తగా ఓ ఫొటో పోస్ట్ చేసింది. ఇప్పుడిది ఏంటా అనే క్వశ్చన్ మార్క్‌గా మారింది. 'ఏజెంట్ మిర్చి'గా శ్రీలీల.. అక్టోబరు 19న ప్రకటన రానుందని చెబుతూ ఓ ఫొటోని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఇందులో గ్లామరస్‌గా రఫ్ అండ్ టఫ్ లుక్‌లో కనిపించింది. క్యాప్షన్ చూస్తుంటే ఇదేదో హిందీ ప్రాజెక్టులా అనిపిస్తుంది. అయితే అది సినిమానా లేదా వెబ్ సిరీస్ అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇవేం కాకుండా యాడ్ లాంటిది అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.ఇకపోతే శ్రీలీల ప్రస్తుతం పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్', శివకార్తికేయన్ 'పరాశక్తి', కార్తిక్ ఆర్యన్‌తో ఓ రొమాంటిక్ సినిమా చేస్తోంది. ఇండస్ట్రీలో ఈ బ్యూటీ నిలబడాలంటే ఇవి కచ్చితంగా హిట్ కావాల్సిన పరిస్థితి. ఎందుకంటే హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన వరస చిత్రాల్లో నటించింది. కాకపోతే 'ధమాకా', 'భగవంత్ కేసరి'తో పాటు 'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ తప్పితే మిగతావి ఏవి ఉపయోగపడలేదు. ఇప్పుడు చేస్తున్న మూవీస్‌పై కాస్త బజ్ ఉంది. మరి శ్రీలీల లక్ ఏమవుతుందో చూడాలి?

## థామాలో రష్మిక-మలైకా స్పెషల్ డ్యాన్స్.. 'పాయిజన్ బేబీ' వీడియో చూశారా.!

బాలీవుడ్‌లో హారర్-కామెడీ స్త్రీ యూనివర్స్ నుంచి మరో బ్లాక్‌బస్టర్ సిద్ధమవుతోంది. మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'థామా'. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబరు 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా నుంచి 'పాయిజన్ బేబీ' అంటూ సాగే స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ సాంగ్‌లో రష్మిక మందన్నా, మలైకా అరోరా తమ డ్యాన్స్‌తో అభిమానులకు పిచ్చెక్కిస్తున్నారు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్-కామెడీ, మడాక్ యూనివర్స్‌లోని ఐదో చిత్రం ('స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' తర్వాత థామా).




స్పోర్ట్స్

# విండీస్‌పై రెండో టెస్టులో విజయం.. సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన భారత్

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన టీమ్‌ఇండియా మరో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కేఎల్ రాహుల్ (58లిబీ 108 బంతుల్లో.. ఓవర్‌నైట్ స్కోరు 25) హాఫ్ సెంచరీతో మెరిశాడు. సాయి సుదర్శన్ (39బీ 76 బంతుల్లో) ఓవర్‌నైట్ స్కోరుకు మరో 9 పరుగులు జోడించి ఔటయ్యాడు. స్లిప్‌లో షై హెూప్ స్టన్నింగ్ క్యాచ్ (రోస్టన్ ఛేజ్ బౌలింగ్) అందుకోవడంతో సుదర్శన్ వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్ (13బీ 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) కూడా ఛేజ్ బౌలింగ్‌లోనే గ్రీవ్స్‌కు చిక్కాడు. ధ్రువ్ జురెల్ (6లి) నాటౌట్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ (8)ని వారికన్ నాలుగో రోజే ఔట్ చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ (175), శుభ్మన్ గిల్ (129లి), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) అదరగొట్టారు. కుల్‌దీప్ యాదవ్ (5/82), జడేజా (3/46) విజృంభించడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో విండీస్ 248 పరుగులకే కుప్పకూలి 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కరేబియన్ జట్టు గొప్పగా పోరాడింది. కాంప్‌బెల్ (115), షై హెూప్ (103) సెంచరీలకు తోడు జస్టిన్ గ్రీవ్స్ (50లి), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించడంతో 390 పరుగులకు ఆలౌటైంది.

వెస్టిండీస్‌పై భారత్‌కు ఇది వరుసగా పదో టెస్టు సిరీస్ విజయం.

కుల్‌దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, రవీంద్ర జడేజా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచారు.



## కెప్టెన్ టు కెప్టెన్.. హాఫ్ సెంచరీ తర్వాత వెనుదిరిగిన ఆటపట్టు

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో రెండో విజయంపై కన్నేసిన శ్రీలంకకు కెప్టెన్ చమరి ఆటపట్టు (53) శుభారంభమిచ్చింది. విష్మీ గుణరత్నే(33 నాటౌట్)తో కలిసి న్యూజిలాండ్ బౌలర్లను దంచేసన ఆటపట్టు అర్ధ శతకంతో చెలరేగింది. ఆ తర్వాత గేర్ మార్చాలనుకున్న ఆమె వెనుదిరిగింది. కివీస్ కెప్టెన్ సోఫీ డెవినే ఓవర్లో సిక్సర్‌కు యత్నించి బౌండరీ వద్ద మ్యాడీ గ్రీన్ చేతికి చిక్కింది. దాంతో.. తొలి వికెట్ 101 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. గుణరత్నే జతగా హాసిన పెరీరా జట్టుకు భారీ స్కోర్ అందించే పనిలో ఉంది. 25 ఓవర్లకు శ్రీలంక స్కోర్.. 103-1. కొలంబోలోని ప్రేమదాస మైదానంలో టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న శ్రీలంకకు అదిరే ఆరంభం లభించింది. న్యూజిలాండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న చమరి ఆటపట్టు (53), విష్మీ గుణరత్నే(33 నాటౌట్)లు పవర్ ప్లేలో రన్స్ జోడించారు. ఆ తర్వాత కూడా వైట్‌ఫెర్న్స్ బౌలర్లను విసిగించిన ఈ ద్వయం జట్టు స్కోర్ వంద దాటించింది. డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఆటపట్టు ఆ తర్వాతి ఓవర్లో వెనుదిరిగింది. సోఫీ డెవినే బౌలింగ్‌లో ఆఫ్‌సైడ్ పెద్ద షాట్ ఆడిన ఆటపట్టు.. బౌండరీ లైన్ వద్ద గ్రీన్ చేతికి దొరికింది. దాంతో.. వికెట్ కోసం నిరీక్షిస్తున్న కివీస్‌కు తొలి వికెట్ లభించింది.



## దేశీయ క్రికెట్ మహా సంగ్రామం ప్రారంభం



అక్టోబర్ 15 దేశీయ క్రికెట్ మహా సంగ్రామం రంజీ ట్రోఫీ 2025-26 ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి ఇది 91వ ఎడిషన్. ఇందులో మొత్తం 38 జట్లు పోటీపడనున్నాయి. 28 రాష్ట్రాలకు చెందిన జట్లు (కొన్ని రాష్ట్రాలకు సంబంధించి రెండుకు మించి జట్లు ఉన్నాయి), 4 కేంద్ర పాలిత ప్రాంతాల జట్లు, అలాగే సర్వీసెస్, రైల్వేస్ జట్లు పాల్గొంటున్నాయి. గత సీజన్‌లో విదర్భ విజేతగా, కేరళ రన్నరప్‌గా నిలిచాయి. తొలి మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడనున్నాయి. రేపు మొత్తం 16 మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ టోర్నీ కోసం? దాదాపుగా అన్ని జట్లు తమ ఆటగాళ్లను ప్రకటించాయి. ఈసారి టోర్నీకి చాలామంది టీమిండియా స్టార్లు అందుబాటులో ఉన్నారు.

రంజీ ట్రోఫీ 2025-26లో ఆడనున్న కీలక ఆటగాళ్లు..

ముంబై- శార్దూల్ ఠాకూర్, అజింక్య రహానే, ఆయుశ్ మాత్రే, శివమ్ దూబే, సర్ఫరాజ్ ఖాన్
కేరళ- సంజూ శాంసన్
కర్ణాటక- మయాంక్ అగర్వాల్, కరుణ్ నాయర్
జార?ండ్- ఇషాన్ కిషన్
హైదరాబాద్- తిలక్ వర్మ
బీహార్- వైభవ్ సూర్యవంశీ
బెంగాల్- మహ్మద్ షమీ
ఉత్తరప్రదేశ్- రింకూ సింగ్
అస్సాం- రియాన్ పరాగ్

కాగా, రంజీ ట్రోఫీలో అత్యధిక టైటిళ్లు ముంబై గెలుచుకుంది. ఆ జట్టు ఇప్పటివరకు 42 సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ముంబై తర్వాత కర్ణాటక/మైసూర్ అత్యధికంగా 8 టైటిళు సాధించింది. ఆతర్వాతి స్థానాల్లో ఢిల్లీ (7), మధ్యప్రదేశ్/హోల్కర్ (5), బరోడా (5), సౌరాష్ట్ర (2), విదర్భ (2), బెంగాల్ (2), తమిళనాడు/మద్రాస్ (2), రాజస్తాన్ (2) జట్లు ఉన్నాయి.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.